మన ప్రజా అక్షరం న్యూస్

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

Tel Tel - 20684






DIGITAL DAILY NEWS PAPER | ఆదివారం 21 డిసెంబర్ 2025 | సంపుటి : 02 | సంచిక 307 | పేజీలు 08

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM , VIJAYAWADA, VISHAKAPATNAM, TIRUPATHI


# శ్రీశైలంలో కఠిన నిబంధనలు

### అన్యమత కార్యకలాపాలు, రీల్స్‌కు నిషేధం

శ్రీశైలం ప్రజా అక్షరం

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ పరిధిలో అన్యమత ప్రార్థనలు, ప్రచారాలు, సోషల్ మీడియా రీల్స్ వంటి కార్యకలాపాలపై దేవస్థానం కఠిన ఆంక్షలు విధించింది. ఈ తరహా చర్యలు చట్ట విరుద్ధమని, ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని దేవస్థానం కార్యనిర్వాహక అధికారి శ్రీనివాసరావు హెచ్చరించారు. శ్రీశైలం క్షేత్ర పరిధిలో ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ అన్యమత ప్రార్థనలు నిర్వహించడం, బోధనలు చేయడం, ప్రచార కార్యక్రమాలు చేపట్టడం పూర్తిగా నిషేధమని ఆయన స్పష్టం చేశారు. అలాగే అన్యమతాలకు సంబంధించిన కరపత్రాలు, పుస్తకాలు పంపిణీ చేయడం లేదా

మిగతా 2వ పేజిలో..




# హైదరాబాద్‌కు ఉపరాష్ట్రపతి రాక

### మంత్రి శ్రీధర్‌బాబు స్వాగతం

హైదరాబాద్ ప్రజా అక్షరం

భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ శనివారం హైదరాబాద్‌కు చేరుకున్నారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆయనకు రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు, ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. ఇప్పటికే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నగరానికి చేరుకున్న నేపథ్యంలో, ఇద్దరి పర్యటనలు ప్రాధాన్యం సంతరించు కున్నాయి. రెండు రోజుల పర్యటనలో భాగంగా హైదరాబాద్‌కు వచ్చిన ఉపరాష్ట్రపతి

మిగతా 2వ పేజిలో..



# రేవంత్ రాజకీయాలపై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు

హైదరాబాద్ ప్రజా అక్షరం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎవరి రాజకీయ ఫుట్‌బాల్ ఆడుతున్నారో తనకు తెలియదని, కానీ తాను మాత్రం రేవంత్ రాజకీయాలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. రేవంత్ కుటుంబ సభ్యుల గురించి వ్యక్తిగత విమర్శలు చేయబోనని, అలాంటి చిల్లర రాజకీయాలకు తాను దూరమని స్పష్టం చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రారంభ దశ ప్రయోజనాలు కోల్పోయిందని, ఇక ప్రజలు ప్రభుత్వ పనితీరును గమనించడం మొదలుపెట్టారని అన్నారు. త్వరలో కేసీఆర్ ప్రజల్లోకి వచ్చి పార్టీకి స్పష్టమైన దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. లోకల్ బాడీ ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ సభ్యత్వ కార్యక్రమం చేపడతామని, కేసీఆర్ బహిరంగ సభలపై రాబోయే సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కార్యాలయంలో ప్రెస్‌మీట్‌లు పెట్టి ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పంచాయతీ ఎన్నికలపై రేవంత్ చేసిన వ్యాఖ్యలు నిజమైతే, పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించి

మిగతా 2వ పేజిలో..




# ఉద్యోగ భర్తీల్లో ఆలస్యం తగదు

### వార్షిక జాబ్ క్యాలెండర్ తప్పనిసరి: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్ ప్రజా అక్షరం

పబ్లిక్ సర్వీస్ కమిషన్లు దేశ పరిపాలనకు మూలస్తంభాల్లాంటివని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. న్యాయబద్ధమైన, పారదర్శక నియామక ప్రక్రియల ద్వారానే ప్రజాసేవలో ప్రతిభావంతులకు అవకాశం లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. రామోజీ ఫిల్మ్ సిటీలో నిర్వహించిన 26వ జాతీయ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ల సదస్సు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న భట్టి విక్రమార్క, ఉద్యోగ పరీక్షలకు వార్షిక జాబ్ క్యాలెండర్ అమలు అనివార్యమని అన్నారు. నియామకాల్లో జాప్యం జరిగితే యువత భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని, ముందస్తు ప్రణాళికలతోనే అభ్యర్థుల్లో విశ్వాసం పెరుగుతుందని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సమర్థవంతంగా జాబ్ క్యాలెండర్‌ను అమలు చేస్తోందని ప్రశంసించిన డిప్యూటీ సీఎం, కమిషన్ ఛైర్మన్ మరియు సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 2వ పేజిలో..

# బెంగాల్‌లో అస్తవ్యస్త పాలన

### మమత ప్రభుత్వంపై ప్రధాని మోదీ ఆగ్రహం

న్యూఢిల్లీ ప్రజా అక్షరం

పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న పాలనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విమర్శలు చేశారు. అక్రమ చొరబాటుదారులను కాపాడేందుకే మమతా బెనర్జీ ప్రభుత్వం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను వ్యతిరేకిస్తోందని ఆయన ఆరోపించారు. బెంగాల్‌లో చొరబాటుదారులకు అధికార పార్టీ ఆశ్రయం కల్పిస్తోందని విమర్శించారు. నదియా జిల్లా తహెర్‌పూర్‌లో శనివారం నిర్వహించిన బహిరంగ సభను ఉద్దేశించి ఫోన్ ద్వారా మాట్లాడిన ప్రధాని, పశ్చిమబెంగాల్‌లో టీఎంసీ పాలనను 'మహా జంగిల్ రాజ్'గా

మిగతా 2వ పేజిలో..



# రౌడీయిజం, బెదిరింపుల రాజకీయాలను సహించేది లేదు

నిడదవోలు ప్రజా అక్షరం

రౌడీయిజం, బెదిరింపుల రాజకీయాలను సహించేది లేదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అవసరమైతే కఠిన నిర్ణయాలు తీసుకుంటామని, ప్రజల కోసం కూటమిగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. వైసీపీ నేతల వ్యాఖ్యలపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం పెరవలిలో పొట్టి శ్రీరాములు (అమరజీవి) జలధార పథకానికి శంకుస్థాపన చేసిన అనంతరం పవన్ మాట్లాడారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పటికీ తాను ఎప్పుడూ భయపడలేదని, ఇప్పుడు కూడా బెదిరింపులకు వెనకడుగు వేయబోమని

మిగతా 2వ పేజిలో..



## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేకు ఘన సన్మానం చేసిన పిసిసి లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్.

**జూబ్లీహిల్స్, ప్రజా అక్షరం (డిసెంబర్ 20) :-** ఎంతో వినూత్న రీతిలో మూడు పార్టీల మధ్య పోటాపోటీన జరిగిన ఎన్నికల సంబరంలో అందరి మన్నానలను గెలిచి జూబ్లీహిల్స్ లో తనదైన ముద్రలు వేసుకొని భారీ విజయాన్ని కైవసం చేసుకున్న నవీన్ యాదవ్ ను నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో కలిసి





ఘన సన్మానం చేసిన లీగల్ సేల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ తన బృందంతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా కాంగ్రెస్లో ఇలాంటి యువ నాయకులను మనం ఎన్నుకొని ఎమ్మెల్యేలుగా గెలిపించుకుంటే మన దేశ రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే అవకాశం ఉందని టీపిసిసి చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు దేవా వైస్ చైర్మన్, కన్వీనర్ రాజ్కుమార్, ప్రభాకర్,సైలమ్బరేషన్, సత్యనారాయణ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైస్ చైర్మన్ డేవిడ్ రాబర్ట్ సన్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్, ఉపసర్పంచి లను సత్కరించిన కేటీఆర్

**రాజాపేట డిసెంబర్ 20 (ప్రజా అక్షరం):**

రాజాపేట మండలం బొందుగుల గ్రామ సర్పంచ్ పయ్యావుల ఎల్లయ్య మరియు ఉపసర్పంచ్ అబిత్ లను గురువారం టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్ ప్రత్యేక మెమొంటో అందజేసి సత్కరించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచి, ఉపసర్పంచి ప్రజాప్రతినిధులను ప్రత్యేక సమావేశంలో కేటీఆర్ సత్కరించిన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి బూడిద బిక్షమయ్యగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, టిఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు, మరియు వార్డ్ సభ్యులు, మరియు గ్రామ పంచాయతీ వార్డు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ భర్తీల్లో ఆలస్యం తగదు

**మొదటిపేజీ తరువాయి...** తరపున అభినందించారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు పారదర్శకతే ప్రాణమని, ప్రశ్నాపత్రాల రూపకల్పన నుంచి తుది ఎంపిక వరకు ప్రతి దశ స్పష్టంగా, బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. ప్రశ్నాపత్రాల లీకేజీలు ప్రజాసేవ విలువలకు విరుద్ధమని పేర్కొన్న ఆయన, ఇలాంటి ఘటనలను నివారించేందుకు ఆధునిక భద్రతా సాంకేతికతతో పాటు నైతిక విలువలపై శిక్షణ అవసరమని సూచించారు. రిజర్వేషన్లు సంఖ్యలకే పరిమితం కాకుండా, వాస్తవికంగా ఫలితాలు అందించేలా అమలు కావాలని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ బుర్రా వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా సిబ్బందిపై దాడికి ప్రతీకారం

### ఇస్లామిక్ టెర్రరిస్టులపై అమెరికాదాడి

**న్యూయార్క్, డిసెంబర్20 :** సిరియాలోని ఇస్లామిక్ స్టేట్ స్థావరాలను అమెరికా టార్గెట్ చేసింది. ఆ స్థావరాలపై అమెరికా సైన్యం వైమానిక దాడలు చేసింది. ఇటీవల అమెరికా సిబ్బందిపై సిరియా దాడి చేసిన నేపథ్యంలో ప్రతీకార దాడులకు పాల్పడినట్లు ఓ అధికారి తెలిపారు. అనుమానిత ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు సిరియాలో ఉన్న అమెరికా సైనిక సిబ్బందిపై దాడి చేశారని, దానికి ప్రతీకారం తీర్చుకుంటామని అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇటీవల వెల్లడించారు. ఐఎస్ఐఎస్ ఫైటర్లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఆయుధ కేంద్రాలను టార్గెట్ చేసినట్లు అమెరికా డిఫెన్స్ మంత్రి పీట్ హెగ్‌సేత్ తెలిపారు. ఆపరేషన్ హాక్ఐలో భాగంగా ఆ దాడి జరిగినట్లు ఆయన చెప్పారు. ఇదేమీ యుద్ధం కాదు అని, ఇది కేవలం ప్రతీకారం మాత్రమే అని ఆయన అన్నారు. మా శత్రువులను వేటాడామని, వాళ్లను చంపేశామని అన్నారు. ఈ దాడుల పక్రియ కొనసాగుతుందన్నారు. సెంట్రల్ సిరియాలో ఉన్న ఇస్లామిక్ స్టేట్‌కు చెందిన అనేక టార్గెట్లను ధ్వంసం చేసినట్లు ఇద్దరు అమెరికా అధికారులు పేర్కొన్నారు. సెంట్రల్ సిరియాలోని పల్మైరాలోఉన్న దళాలపై జరిపిన దాడుల్లో ఇద్దరు అమెరికా సైనికులు, ఓ ఇంటర్‌ప్రిటర్ మరణించారు. అమెరికా దళాలకు చెందిన సుమారు వెయ్యి మంది సైనికులు ఇంకా సిరియాలోనే ఉన్నారు.

## తిరుమలలో అధ్యయనోత్సవాలు

**తిరుమల, డిసెంబర్20 :** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో 25 రోజుల పాటు అధ్యయనోత్సవాలు జరుగనున్నాయి. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు రంగనాయకుల మండపంలో అధ్యయనోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11 రోజులు ముందు నుండి శ్రీవారి సన్నిధిలో అధ్యయనోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా స్వామివారి ప్రాశస్త్యంపై 12 మంది ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పాశురాలను శ్రీవైష్ణవ జియ్యంగార్లు గోష్ఠిగానం చేస్తారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామి, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, ఇతర అధికారులు, ఆలయ సిబ్బంది

# శ్రీశైలంలో కఠిన నిబంధనలు

**మొదటిపేజీ తరువాయి...** ఇతర కార్యకలాపాలు నిర్వహించడం కూడా చట్టరీత్యా నేరమని తెలిపారు. దేవస్థానం ముందస్తు అనుమతి లేకుండా వీడియోలు చిత్రీకరించడం, డ్రోన్లు వినియోగించడం, ఆలయ ప్రాంగణంలో వ్యక్తిగత రీల్స్ తీసి సోషల్ మీడియాలో ప్రచారం చేయడం నిషిద్ధమని పేర్కొన్నారు. అదేవిధంగా క్షేత్ర పరిధిలో ధూమపానం, మద్యపానం, జూదం, మాంసాహారం సేవించడం వంటి అసాంఘిక చర్యలకు పాల్పడటం కూడా నేరమేనని హెచ్చరించారు. దేవాదాయ, ధర్మాదాయ నిబంధనలను ఉల్లంఘించి చట్టానికి విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈవో స్పష్టం చేశారు. శ్రీశైలానికి వచ్చే భక్తులు ఆలయ సంప్రదాయాలు, నిబంధనలను గౌరవించి దేవస్థానానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇటీవల ఓ యువతి శ్రీశైలం ఆలయ ప్రాంగణంలో రీల్స్ చేసిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారి వివాదానికి దారితీసిన విషయం తెలిసిందే. ఆలయ నిబంధనలు ఉల్లంఘించారంటూ భక్తులు, నెటిజన్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విమర్శలపై స్పందించిన యువతి, తాను సంప్రదాయ దుస్తులతోనే వీడియో తీసినట్లు, ఆలయ ప్రాంగణంలో రీల్స్ చేయలేదని వివరణ ఇచ్చింది. తప్పు జరిగి ఉంటే క్షమించాలని కోరుతూ సంబంధిత వీడియోను తొలగించింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్నామని ఈవో శ్రీనివాసరావు మరోసారి హెచ్చరించారు.

# హైదరాబాద్‌కు ఉపరాష్ట్రపతి రాక

**మొదటిపేజీ తరువాయి...** ఫిల్మ్‌సిటీకి వెళ్లనున్నారు. అక్కడ జరుగుతున్న జాతీయ స్థాయి పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఛైర్‌పర్సన్ల సమావేశ ముగింపు సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. అనంతరం రాజ్‌భవన్‌కు వెళ్లి అక్కడే రాత్రి బస చేయనున్నారు. ఆదివారం ఉదయం రంగారెడ్డి జిల్లా కన్హా శాంతివనంలో శ్రీరామచంద్ర మిషన్, హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వరల్డ్ మెడిటేషన్ డే కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి హాజరవుతారు. కార్యక్రమం అనంతరం ఆయన నేరుగా ఢిల్లీకి తిరిగి వెళ్లనున్నారు. ఇదిలా ఉండగా, శీతాకాల విడిది నిమిత్తం హైదరాబాద్‌కు వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రామోజీ ఫిల్మ్‌సిటీలో జరిగిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రి సీతక్క ఆమెకు ఘన స్వాగతం పలికారు. బ్రహ్మకుమారీస్ 21వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి మొక్కలు నాటారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పర్యటనల నేపథ్యంలో హైదరాబాద్ నగరంతో పాటు తెలంగాణ వ్యాప్తంగా పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.

# రాజకీయాలపై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు

**మొదటిపేజీ తరువాయి...** ఉప ఎన్నికలకు వెళ్లాలని సవాల్ విసిరారు. తాను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా విఫలమయ్యానన్న ఆరోపణలను కొట్టిపారేస్తూ, తన నాయకత్వంలో 32 జిల్లా పరిషత్‌లు, 136 మున్సిపాలిటీలను పార్టీ గెలుచుకుందని గుర్తుచేశారు. రేవంత్ సీఎం అయిన తర్వాత సొంత పార్లమెంట్ స్థానాన్నే గెలిపించలేకపోయారని ఎద్దేవా చేశారు. పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రభావంతో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను వెంటనే నిర్వహించే పరిస్థితి లేదని, ముందుగా మున్సిపల్ ఎన్నికలే వస్తాయని అంచనా వేశారు. గ్రేటర్ హైదరాబాద్‌లో మున్సిపాలిటీల విలీనం సక్రమంగా జరగలేదని, జీహెచ్‌ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించాలన్న ఆలోచన రేవంత్‌దేనని అన్నారు. అయినా గ్రేటర్ ఎన్నికలపై సీఎంకు స్పష్టత లేదని విమర్శించారు. 2028లో తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేసిన కేటీఆర్, ఫార్ములా ఈ రేస్, కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాల్లో వాస్తవం లేదని రేవంత్‌కే అర్థమైందన్నారు. కాంగ్రెస్ పాలన కారణంగా పరిశ్రమలు రాష్ట్రం విడిచిపోతున్నాయని, కొన్ని కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌కు తరలుతున్నాయని ఆరోపించారు. ప్రజలు అన్నీ గమనిస్తూ సరైన సమయాన్ని ఎదురుచూస్తున్నారని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై రేవంత్ వ్యాఖ్యలను తప్పుబడుతూ, తమ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో 50 శాతం, అసెంబ్లీ ఎన్నికల్లో 30 శాతం సీట్లు బీసీలకు ఇచ్చిందని గుర్తు చేశారు. మార్కెట్ యార్డులు, విద్య, ఉపాధిలో బీసీలకు ప్రాధాన్యం కల్పించామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీల మధ్య లోపాయికారి అవగాహన ఉందని ఆరోపించిన కేటీఆర్, రేవంత్ ఒక కాలు కాంగ్రెస్‌లో, మరో కాలు బీజేపీలో పెట్టారని విమర్శించారు. ఢిల్లీలో జరిగిన కొన్ని రాజకీయ పరిణామాలపై ప్రశ్నలు లేవనెత్తుతూ, సీఎం పాత్రపై స్పష్టత ఇవ్వాలని డి

### ఏనుగుల గుంపును ఢీకొన్న రాజధాని

### పట్టాలు తప్పిన 5 బోగీలు.. ప్రయాణికులు సురక్షితం

గౌహతి, డిసెంబర్20 : అస్సాంలో శనివారం తెల్లవారు జామున రైలు ప్రమాదం చోటు చేసుకుంది. సైరాంగ్ నుంచి ఢిల్లీ నుంచి బయల్దేరిన రాజధాని ఎక్స్‌ప్రెస్ ఏనుగుల గుంపును ఢీ కొట్టింది. ఈ ఘటనలో 8 ఏనుగులు మృతిచెందగా.. మరోకటి తీవ్రంగా గాయపడింది. ప్రమాదం ధాటికి రైలులోని 5 బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ఘటనలో ప్రయాణికులెవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని నార్త్‌ఈస్ట్ ఫ్రంటియర్ రైల్వే తెలిపింది. రైల్వే, అటవీశాఖ అధికారులు ఘటనాస్థలానికి

# బెంగాల్‌లో అస్తవ్యస్త పాలన

**మొదటిపేజీ తరువాయి...** అభివర్ణించారు. ఈ అస్తవ్యస్త పాలనకు బీజేపీ అంతిమ ఘట్టాన్ని రాస్తుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అవినీతి, ఆశ్రితపక్షపాతం, ఓటుబ్యాంకు రాజకీయాలే పరిపాలనకు కేంద్రబిందువులుగా మారాయని మండిపడ్డారు. బీజేపీని వ్యతిరేకించడం వారి ఇష్టం అయినా, రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని మోదీ అన్నారు. తనను విమర్శించినా పరవాలేదని, కానీ ప్రజల సంతోషాన్ని, హక్కులను హరిస్తూ వారి కలలను నాశనం చేయవద్దని హితవు పలికారు. పశ్చిమబెంగాల్ ప్రజలు ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని వినమ్రంగా కోరుతున్నానని తెలిపారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో ప్రధాని హెలికాప్టర్ తహెర్‌పూర్‌లో దిగలేకపోయింది. దీంతో ఆయన కోల్‌కతా విమానాశ్రయానికి తిరిగి వెళ్లినట్లు అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా, నదియా జిల్లా రణఘాట్‌లో పలు అభివృద్ధి పనులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. వీటిలో సుమారు రూ.3,200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రెండు జాతీయ రహదారి ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ రహదారుల ద్వారా కోల్‌కతా%–%సిలిగురి మధ్య ప్రయాణ సమయం దాదాపు రెండు గంటలు తగ్గుతుందని ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది. ఈ ప్రాజెక్టులు ప్రాంతీయ ఆర్థిక కార్యకలాపాలకు ఊతమివ్వడంతో పాటు పర్యాటక అభివృద్ధికి కూడా దోహదపడతాయని పేర్కొంది.

# రౌడీయిజం, బెదిరింపుల రాజకీయాలను సహించేది లేదు

**మొదటిపేజీ తరువాయి...** తెలిపారు. రాజకీయంగా ఆరోపణలు చేస్తే హద్దుల్లో ఉండాలని హెచ్చరించారు. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు ద్వారా ఐదు జిల్లాల్లో సుమారు రూ.7,910 కోట్ల వ్యయంతో 1.20 కోట్ల మందికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యమని తెలిపారు. తీర ప్రాంతాలను అనుసంధానించేలా ప్రాజెక్టు రూపకల్పన చేశామని, 2027 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో పనులు సాగుతున్నాయని వివరించారు. ప్రజల కోసం సీట్ల విషయంలో తాను త్యాగం చేశానని, అధికార లాలసతో కాదు రాష్ట్ర ప్రయోజనాల కోసమే కూటమిలో భాగమయ్యానని పవన్ అన్నారు. బూర్గుల రామకృష్ణారావు, పొట్టి శ్రీరాములు వంటి త్యాగమూర్తులే తనకు ప్రేరణ అని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన వల్ల జరిగిన నష్టాలను పూడ్చుకోవాలంటే ఐక్యత అవసరమని చెప్పారు. పొట్టి శ్రీరాములు త్యాగాన్ని రాష్ట్రం మొత్తం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉందని, ఆయనను ఒక్క జిల్లాకు పరిమితం చేయడం తగదన్నారు. అలాగే డొక్కా సీతమ్మ సేవలను గుర్తు చేస్తూ, ఆకలితో ఉన్నవారికి కులం, మతం చూడకుండా అన్నం పెట్టిన గొప్ప మనసు ఆమెదని కొనియాడారు. అక్వా కల్చర్ వల్ల భూగర్భ జలాలు కలుషితమయ్యాయన్న విమర్శలను తిప్పికొట్టిన పవన్, రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతోనే ఈ పథకాలు తీసుకొచ్చామని చెప్పారు. రౌడీలను వెనుక పెట్టుకుని రాజకీయాలు చేయాలనుకునే వారు తమ పద్ధతులు మార్చుకోవాలని, లేకపోతే ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. నాయకుల తప్పుల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకూడదని, వ్యక్తిగత రాజకీయాలకన్నా రాష్ట్రం, దేశం కోసం ఆలోచించాల్సిన అవసరం ఉందని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.

## అమెరికా సిబ్బందిపై దాడికి ప్రతీకారం

### ఇస్లామిక్ టెర్రరిస్టులపై అమెరికాదాడి

**న్యూయార్క్, డిసెంబర్20 :** సిరియాలోని ఇస్లామిక్ స్టేట్ స్థావరాలను అమెరికా టార్గెట్ చేసింది. ఆ స్థావరాలపై అమెరికా సైన్యం వైమానిక దాడలు చేసింది. ఇటీవల అమెరికా సిబ్బందిపై సిరియా దాడి చేసిన నేపథ్యంలో ప్రతీకార దాడులకు పాల్పడినట్లు ఓ అధికారి తెలిపారు. అనుమానిత ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు సిరియాలో ఉన్న అమెరికా సైనిక సిబ్బందిపై దాడి చేశారని, దానికి ప్రతీకారం తీర్చుకుంటామని అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇటీవల వెల్లడించారు. ఐఎస్ఐఎస్ ఫైటర్లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఆయుధ కేంద్రాలను టార్గెట్ చేసినట్లు అమెరికా డిఫెన్స్ మంత్రి పీట్ హెగ్‌సేత్ తెలిపారు. ఆపరేషన్ హాక్ఐలో భాగంగా ఆ దాడి జరిగినట్లు ఆయన చెప్పారు. ఇదేమీ యుద్ధం కాదు అని, ఇది కేవలం ప్రతీకారం మాత్రమే అని ఆయన అన్నారు. మా శత్రువులను వేటాడామని, వాళ్లను చంపేశామని అన్నారు. ఈ దాడుల పక్రియ కొనసాగుతుందన్నారు. సెంట్రల్ సిరియాలో ఉన్న ఇస్లామిక్ స్టేట్‌కు చెందిన అనేక టార్గెట్లను ధ్వంసం చేసినట్లు ఇద్దరు అమెరికా అధికారులు పేర్కొన్నారు. సెంట్రల్ సిరియాలోని పల్మైరాలోఉన్న దళాలపై జరిపిన దాడుల్లో ఇద్దరు అమెరికా సైనికులు, ఓ ఇంటర్‌ప్రిటర్ మరణించారు. అమెరికా దళాలకు చెందిన సుమారు వెయ్యి మంది సైనికులు ఇంకా సిరియాలోనే ఉన్నారు.

## కాసిపేట శివారులో పెద్దపులి సంచారం

### అప్రమత్తంగా ఉండాలంటూ దండోరా

మంచిర్యాల, డిసెంబర్20 :మంచిర్యాల జిల్లా కాసిపేట, బెల్లంపల్లి మండలాల శివారులో పెద్దపులి సంచారం అలజడి సృష్టిస్తుంది. బుగ్గ దేవాలయం సమీపంలో పెద్దపులిని ప్రత్యక్షంగా చూసిన పలువురు.. ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో అటవీ సిబ్బంది బుగ్గ శివాలయ ప్రాంతాల్లో పరిశీలిస్తున్నారు.కాసిపేట మండలంలోని తిరుమలాపూర్ మీదుగా బుగ్గగూడెం ప్రాంతానికి వచ్చిన పెద్దపులి.. అక్కడ సంచరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇటీవల కాలంలో బుగ్గగూడ శివారులో పెద్దపులి ఓ బర్రెను హతమార్చిన విషయం తెలిసిందే. కాసిపేట, తిర్యాణి మధ్య విస్తరించి ఉన్న అడవుల్లో సంచరిస్తున్న పెద్దపులి మళ్ళీ జనావాసాలకు దగ్గరగా సంచరిస్తుండటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. బుగ్గ దేవాలయం వెనుక వైపు పెద్దపులి సంచరించగా, వాటి ఆధారంగా అది మాదారం వైపు వెళ్లినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు శివారు గ్రామాల్లో, బుగ్గగూడెం గ్రామ పంచాయతీలో పెద్దపులి సంచారంపై అప్రమత్తంగా ఉండాలని డప్పు చాటింపు వేయించారు. అడవిలోకి వెళ్లొద్దని,

# అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక భరోసా



గోదావరిఖని,డిసెంబర్ 20 (ప్రజా అక్షరం ప్రతినిధి):- స్థానిక 30వ డివిజన్ మల్లికార్జున్ నగర్‌లో ఇటీవల షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన కొట్టం సుజాత రాజేష్ కి శనివారం రూ.10,000/- నగదు ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నెలకంటి రాము.ఈ సందర్భంగా నెలకంటి రాము మాట్లాడుతూ"అగ్ని ప్రమాదంలో ఇల్లు,సామాన్లు కోల్పోయిన కుటుంబం దుఃఖంతో బాధలో ఉన్నవారికి ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజల పక్కన నిలబడటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం.ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఎల్లప్పుడూ ప్రజల కష్టాలను దగ్గరుండి చూసే ప్రజానాయకులు.వారి ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ సహాయం తాత్కాలికమే అయినప్పటికీ,బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అన్ని విధాలా ఆదుకునే బాధ్యతను మేము తీసుకుంటున్నాం.అగ్ని ప్రమాదంలో నష్టపోయిన కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన నష్టపరిహారం,ఇతర సంక్షేమ పథకాలు అందేలా అధికారులతో మాట్లాడి పూర్తి సహకారం అందిస్తాం.ప్రజల కష్టాల్లో పక్కన నిలబడే నాయకత్వమే నిజమైన రాజకీయమని,మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపించడమే కాంగ్రెస్ పార్టీ విధానమని తెలిపారు. మల్లికార్జున్ నగర్ ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటామని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకునేలా అధికార యంత్రాంగంపై ఒత్తిడి తీసుకొస్తామని" ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 30వ డివిజన్ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు,వడ్ల సంఘం అధ్యక్షుడు నారాయణ,మహిళా అధ్యక్షురాలు కనకలక్ష్మి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు రామ్కీ,యూత్ అధ్యక్షులు బొంత వెంకటేష్,నాయకులు దాసరి దుర్గా,మిరిమిడి రాకేష్, గొల్ల రాజన్న,నూకల అభిషేక్, ఎరుకల సునీల్,దేవరకొండ నరసింహ చారి,పాడేటి రాములు, పాండురంగారావు,తోటపల్లి పుల్లయ్య,చీకట్ల కనకయ్య, బ్రహ్మం మరియు డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిరు వ్యాపారుల సంఘం గౌరవ అధ్యక్షులుగా వ్యాల్ల హరీష్ రెడ్డి.

**:- చిరు వ్యాపారులకు అండగా నిలుస్తా**

**:- కాలుష్య కోరల నుండి నగరాన్ని కాపాడుకుందాం**

**:- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి.**



గోదావరిఖని,డిసెంబర్ 20 (ప్రజా అక్షరం ప్రతినిధి):- కోల్ బెల్ట్ ఏరియా చిరు వ్యాపారుల సమావేశం శనివారం గోదావరిఖని స్వాగత్ గార్డెన్ లో నిర్వహించారు.ఈ సమావేశంలో కోల్ బెల్ట్ ఏరియా చిరు వ్యాపారుల సంఘం గౌరవ అధ్యక్షులుగా బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,వీహెచ్ ఆర్ ఫౌం డేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా ఎస్ కె.మొయినుద్దీన్, ఉపాధ్యక్షులుగా ఎస్ డి.ఇస్మాయిల్ బాబా,ముఖ్య సలహా దారులుగా ఎండి.జాహిద్ పాష,ప్రధాన కార్యదర్శిగా ఎస్.కె. కిషన్ సింగ్,కోశాధికారిగా ఎండి. ముజాహిద్, సలహాదారులుగా బూరుగు వంశీకృష్ణ,సంయుక్త కార్యదర్శి తిరుపతి,కార్యవర్గ సభ్యులుగా నయీమ్, అంకుష్, తాళ్లపల్లి సమ్మయ్య,సందీప్,ఎస్ డి.ఇమామ్, ఎండి.సాహిత్ లను ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు,కార్యవర్గాన్ని అతిథులు సత్కరించారు.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు హరీష్ రెడ్డి మాట్లాడుతూ కార్మిక రంగ క్షేత్రంలో గత రెండు మూడు దశాబ్దాలుగా చిరు వ్యాపారం చేసుకుంటున్న మీ వ్యాపారాలకు ప్రస్తుతం జరుగుతున్న దౌర్జన్యాలకు అండగా నిలుస్తానని పేర్కొన్నారు.మీకు ఎలాంటి ఆపద వచ్చినా నేను గాని వీహెచ్ ఆర్ ఫౌండేషన్ ద్వారా అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు.రామగుండం పారిశ్రామిక ప్రాంతం ప్రస్తుత పాలకుల అనాలోచిత నిర్ణయాలతో కాలుష్య కోరల్లో చిక్కుకుందని,కాలుష్య కోరల నుండి బయటపడేందుకు, సురక్షిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు నేను చేసే పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యాలు కావాలని ప్రస్తుత పాలకుల దౌర్జన్యాలకు కూల్చివేతలకు నిర్వీర్యమైన వ్యాపారాలను తిరిగి నిర్మించుకునేందుకు ప్రతి ఒక్కరు తనతో కలిసి రావాలని కోరారు. ఒకప్పుడు ఈ ప్రాంతం ఎంతో పేరుగాంచిందని ఇప్పుడు మాఫియాకు అడ్డగా మారిందని ఈ ప్రాంతంలో నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకు నూతన కలుషితం లేని ఉపాధి అవకాశాలు గల ఐటీ,గ్రీన్ ప్రాజెక్టులు వస్తేనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు.ప్రస్తుతం ప్రజలు యువత అనారోగ్య భారిన పడి చిన్న వయసులోనే మృత్యువాత పడుతున్నారని దీని నుండి బయటపడేందుకు ప్రజా పాలన పేరుతో ఈ ప్రాంతాన్ని దోచుకుంటున్న పాలకులను తరిమికొట్టేందుకు నేను చేస్తున్న ప్రయత్నంలో అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ప్లాస్టిక్ సామాన్లు అమ్మే ఎండి.బషీర్ తల్లి జాన్ బి బేగం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వ్యాల్ల హరీష్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహిద్ పాషా, మాజీ కార్పొరేటర్ ఐత శివకుమార్,రవి నాయక్,మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి,కో ఆప్షన్ మెంబర్ తస్లిమా భాను,మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్,మహిళ ఉద్యమకారిణి పరుశ స్వాతి, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు చంద్రమౌళి,మేకల రామస్వామి,మడిశెట్టి రవీందర్, అల్లి గణేష్,బోట్ల పోషం, శ్రీ హరి,నడిపల్లి సాయి, ఎండీ.అత్తరుదిన్. రహమాన్, గొర్రె నర్సింగ్,యువరాజ్ నేత, ఉదయ్,శ్రీనివాస్ రావు, మోబిన్, కొండ సురేష్,పోయిల రవి,అనిల్, కదర్ల శ్రీధర్, బండి రాజు, షరీఫ్,అంజయ్య,చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన కొండాపురం నూతన సర్పంచ్ వెంకట్ రెడ్డి



డిసెంబర్ 20 భువనగిరి ప్రజాఅక్షరం ప్రతినిధి మోటా కోండూరు మండల పరిధిలోని కొండాపురం గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన కొప్పుల వెంకట్ రెడ్డి శనివారం స్థానిక ఎస్సై డి.అశోక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు. అనంతరం ఎస్సై నూతనంగా గెలుపొందిన సర్పంచ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొప్పుల మహేందర్ రెడ్డి, వార్డు సభ్యులు కొండ పంచాక్షరి, తుమ్మల సంపత్ రెడ్డి, గుడ్డేటి రమేష్ అనుష, కీసరి మనీ, కొప్పుల సుభద్ర, గ్రామస్తులు కొప్పుల మల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులు చాడ శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు

**:- విద్యార్థులను అభినందించిన పాఠశాల చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ**



పెద్దపల్లి,డిసెంబర్ 20( ప్రజా అక్షరం ప్రతినిధి):- రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ టేబుల్ టెన్నిస్ పోటీలకు ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో అక్టోబర్ నెలలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి 14 సంవత్సరాల బాలబాలికల టేబుల్ టెన్నిస్ పోటీలలో సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఈ వర్షిత,టి అభిజ్ఞ శ్రీ,ఏం.సంప్రీత్ లు జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి ఈనెల 22 నుండి 24వ తేదీ వరకు హైదరాబాదు లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.వీరి ఎంపిక పట్ల పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్,ప్రిన్సిపల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేస్తూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని,క్రీడల వల్ల విద్యార్థులు బంగారు భవిష్యత్తును నిర్మించుకోవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ,శివ,సతీష్, మమత విద్యార్థులు పాల్గొన్నారు.

# హెూంగార్డ్స్ కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయూత

**:- ప్రజా భద్రత కోసం పనిచేసి మరణించిన సిబ్బంది కుటుంబాన్ని ఆదుకోవడం బాధ్యత**

**:- అదనపు డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్**



గోదావరిఖని,డిసెంబర్ 20 (ప్రజా అక్షరం ప్రతినిధి):- రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తూ ఆరోగ్య సమస్యలతో మరణించిన హెూంగార్డ్ కె. చంద్రయ్య-166 కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర హెూం గార్డ్స్ సంక్షేమ నిధి నుండి అదనపు డైరెక్టర్ జనరల్ హెూంగార్డ్స్ స్వాతి లక్రా మంజూరైన 15 వేల రూపాయల చెక్ ను అదనపు డీసీపీ (అడ్మిన్) శ్రీనివాస్ వారి కార్యాలయంలో హెూంగార్డ్స్ కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్,హెూంగార్డ్స్ ఆర్ఐ పెద్దన్న, తది తరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించిన వలిగొండ నూతన సర్పంచ్ వెంకట్ పాపిరెడ్డి

వలిగొండ డిసెంబర్ 20 ప్రజా అక్షరం ప్రతినిధి




వలిగొండ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా గెలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం వెంకట్ పాపిరెడ్డి శనివారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి ఈనెల 22న సోమవారం జరిగే తన ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి తప్పక హాజరు అవుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుంభం విద్యాసాగర్ రెడ్డి, కుంభం ఉపేందర్ రెడ్డి, కుంభం లక్ష్మారెడ్డి, క ృషా?రెడ్డి, పులగుర్ల జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో ప్రజా వ్యతిరేక పాలన

**:-ప్రజా ధనం వృధా.కూల్చివేతలు కమీషన్ల కోసమే**

**:- పార్కింగ్ కాంప్లెక్స్ ను వెంటనే పూర్తి చేయాలి**

**రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**గోదావరిఖని,డిసెంబర్20 (ప్రజా అక్షరం ప్రతినిధి):-** రామగుండంలో ప్రజా వ్యతిరేక దుర్మార్గపు పాలన సాగుతుందని ప్రజా ధనం వ ృధా చేస్తున్నారని కూల్చివేతలు కమీషన్ల కోసమేనని పార్కింగ్ కాంప్లెక్స్ ను వెంటనే పూర్తి చేయాలి రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ రెండేళ్ల పాలనపై మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ విడుదల చేసిన ఛార్జ్ షీట్ లోని పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పట్ల ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ బి ఆర్ ఎస్ శ్రేణులతో కలిసి శనివారం గోదావరిఖని పాత మున్సిపల్ కార్యాలయంలో ఆగిపోయిన పార్కింగ్ కాంప్లెక్స్ ను సందర్శించారు.ఈ సందరరేగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం గ్రాంట్ 200 కోట్ల నిధుల ద్వారా రామగుండంలోనీ ప్రతి డివిజన్ లో డ్రైనేజీలు,రోడ్ల మరమ్మతులు,ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ పనులను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.అలాగే సోమారపు సత్యనారాయణ ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో ప్రపోజల్ చేసిన పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి తాను ఎమ్మెల్యేగా అయిన తర్వాత భూమిపూజ చేసి దాదాపు 3 కోట్లకు పైగా నిధులను పుట్టింగ్ వర్క్,పిల్లర్ వర్క్ చేయడం జరిగిందని, వ్యాపార కూడలి లక్ష్మీనగర్ లో ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రారంభించిన పార్కింగ్ కాంప్లెక్స్ ప్రస్తుత ఎమ్మెల్యే పూర్తి చేయాల్సిన బాధ్యత ఉండగా కనీసం ఎమ్మెల్యే గాని,కలెక్టర్ గాని ఆ కాంప్లెక్స్ వైపు చూసిన పాపాన పోలేదని,తన హయంలో టి యు ఎఫ్ ఐ డి ద్వారా 100 కోట్ల రూపాయలు,అమ ృత్ ద్వారా 250 కోట్లు,డి ఎం ఎఫ్ టి ద్వారా 54 కోట్ల రూపాయలు శాంక్షన్ అయ్యి ఎన్నికల కోడ్ రావడంతో ఆగిపోవడం జరిగిందని అవే నిధులు ఇప్పుడు విడుదల అయినా ప్రస్తుత ఎమ్మెల్యే పార్కింగ్ కాంప్లెక్స్ ను పట్టించుకోకుండా,కమిషన్ల కోసం ఉన్న లైట్లను ఊడదీసి మళ్ళీ కొత్తవి వేయడం,పాత డ్రైనేజీలను తీసి కొత్తవి వేయడం చేస్తున్నారని ఆరోపించారు.ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రజాధనం వ ృధా కాకుండా పాత మున్సిపల్ కార్యాలయంలో నిర్మాణంలో ఉన్న పార్కింగ్ కాంప్లెక్ ను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మూల విజయ రెడ్డి, గోపు అయులయ్య యాదవ్, కల్వచర్ల క ృషవేణి,జనగామ కవిత సరోజిని,నూతి తిరుపతి, బొడ్డుపల్లి శ్రీనివాస్, నారాయణదాసు మారుతి, దొమ్మేటి వాసు,పిల్లి రమేష్,నీరటి శ్రీనివాస్,ఆర్శనపల్లి శ్రీనివాస్ నిమ్మరాజుల సాగర్,యాసర్ల తిమ్మెతి,ఇరుగురాళ్ల శ్రావన్,కొడి రామక ృష?,జిట్టవేని ప్రశాంత్, ముదిరాజ్,మీర్ ఫయాజ్ అవునూరి వెంకటేష్,బచ్చాల రాములు,చింటూ వీరాలాల్,కిరన్ జీ,గుంపుల లక్ష్మి,గుర్రం పద్మ, రమ్య యాదవ్,సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

**సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య**

**సిపిఎం ఆధ్వర్యంలో బిల్లు ప్రతుల దగ్ధం-నిరసన**



**రామన్నపేట,డిసెంబర్ 20:( ప్రజా అక్షరం)** మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం రద్దు చేసి పథకంగా మార్చే బీజేపీ కేంద్ర ప్రభుత్వ కుట్రను గ్రామీణ పేదలు తిప్పి కొట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య అన్నారు.జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని జీ-రామ్-జీ గా పేరు మార్చి రాష్ట్రాల వాటా పెంచడాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ సెంటర్లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లు ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలపడం జరిగింది. ఈ సందరరేగా జల్లెల పెంటయ్య మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తూ ఆర్థిక తోడ్పాటున అందిస్తున్న ముఖ్యమైన పేదల చట్టాన్ని నీరుగారిచే విధంగా బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని మహాత్మా గాంధీని చంపిన గాడ్సే వారసులే ఈరోజు గాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని కూడా చంపుతున్నారని అన్నారు.ఈ బిల్లును పార్లమెంటులో చర్చ లేకుండా ప్రజాస్వామ్య సాంప్రదాయాలను తుంగలో తొక్కుతూ ఆమోదించారు. ప్రతిప క్షాలకు మాట్లాడే సమయం కూడా ఇవ్వలేదు.సెలెక్ట్ కమిటీకి పంపాలన్న డిమాండ్ ను తిరస్కరించారు.ఇది పూర్తిగా నియంత ృత్వ పద్ధతిలో చట్ట నిర్మాణం చేసినట్టే అన్నారు.పేదల కంచంలో మట్టి పోసి ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే బిజెపి విధానాలను గ్రామీణ ప్రజలు తిరస్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి నాగేష్,మండల కమిటీ సభ్యులు గొరిగి సోములు, భావండ్లపల్లి బాలరాజు,నాగటి ఉపేందర్,తొలుపునూరి శ్రీనివాస్, గంటపాక శివకుమార్,శాఖా కార్యదర్శులు మునికుంట్ల లెనిన్, గుండాల ప్రసాద్,ఉప సర్పంచ్ ముక్కముల మల్లేష్,మేడి ముకుందం,అప్పం సురేందర్, బావండ్లపల్లి సత్యం, గంటె పాక శ్రీక ృష,తుర్కపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 22 నాటి గ్రీవెన్స్ రద్దు...

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...**



**జనగామ/ డిసెంబర్ 20 (ప్రజా అక్షరం ప్రతినిధి) :** ఈ నెల 22 న అన్ని గ్రామ పంచాయతీలలో జరిగే మొదటి సమావేశంలో భాగం గా... సర్పంచ్, వార్డ్ సభ్యుల ప్రమాణ స్వీకరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని... ఈ కార్యక్రమాన్ని ఎంపీడీఓ, తహసీల్దార్ లు పర్యవేక్షణ చేయాలిసి ఉంటుందన్నారు. అందువల్ల ఈ నెల 22 న జరగాలిసిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్టు... జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు.ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని కోరారు.

# పదవి కోసం కాదు గ్రామానికి సేవ చేయడమే నా లక్ష్యం : జంగయ్య



**డిసెంబర్ 20 ప్రజా అక్షరం ప్రతినిధి ప్రతినిధి** మండల పరిధిలోని బండ సోమవారం గ్రామ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ గా గెలుపొందిన కటిక జంగయ్య యాదవ్ నా విజయానికి సహకరించిన గ్రామ ప్రజలకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేసి అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్యలు ఉన్న గ్రామంలో పలు అభివ ృద్ధి కార్య క్రమాలు నిర్వహిస్తామని అంతేకాకుండా గ్రామ అభివ ృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని గ్రామాన్ని అభివ ృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యమని గ్రామ ప్రజలు నన్ను గెలిపించినందుకు గ్రామానికి నిస్వార్ధంగా సేవ చేస్తానని తెలిపారు.

# గజ్వేల్-చేగుంట ఆర్టీసీ బస్సు పునరుద్ధరణకు వినతి.



**దౌల్తాబాద్ డిసెంబర్ 20(ప్రజా అక్షరం)** గజ్వేల్ నుంచి చేగుంట వెళ్లే ఆర్టీసీ బస్సు సేవలను పునరుద్ధరించాలని దౌల్తాబాద్ ఏఎంసీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, మహ్మద్ షాపూర్ సర్పంచ్ గంధం ముత్యాలు, ఇందు ప్రియాల్ సర్పంచ్ స్వాతి స్వామి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసి డిపో మేనేజర్‌ను కోరారు. ఈ మేరకు వారు శనివారం వినతిపత్రం అంద జేశారు. ఈ బస్సు సేవలు నిలిపివేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు అధికంగా ప్రభావితమవుతున్నారని వారు డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని బస్సు సేవలను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వామి, మధు, మల్లేష్,వెంకట్, మహేష్,నర్సింలు,శ్రీకాంత్ తదితరులున్నారు.

# మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్షలో విజేతలకు బహుమతులు.



**దౌల్తాబాద్ డిసెంబర్ 20(ప్రజా అక్షరం)** దౌల్తాబాద్ బాలుర ఉన్నత పాఠ శాలలో శనివారం మండల స్థాయి గణిత శాస్త్ర ప్రతిభా పరీక్షను నిర్వ హించారు. ఈ పరీక్షకు మం డలంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.పరీక్షలో దౌల్తాబాద్ బాలికల ఉన్నత పాఠశాల (ఇంగ్లీష్ మీడియం) విద్యా ర్థిని వైష్ణవి, దౌల్తాబాద్ బాలుర ఉన్న త పాఠశాల (తెలుగు మీడియం) విద్యార్థి వినయ్‌కుమార్ మొదటి స్థానాల్లో నిలి చారు.విజేతలకు మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు చామకూర అనిల్ కుమార్, ఉపాధ్యాయులు భూపతి రెడ్డి, కృష్ణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 23 న ' మీ డబ్బు.. మీ హక్కు' ప్రత్యేక శిబిరం...

**కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...**



**జనగామ/ డిసెంబర్ 20 (ప్రజా అక్షరం ప్రతినిధి) :** ప్రజలు క్లెయిమ్ చేసుకోని ఆర్థిక పరమయిన ఆస్తులను తిరిగి పొందేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ' మీ డబ్బు - మీ హక్కు ' కార్యక్రమంలో భాగంగా ఈ నెల 23 న జనగాం కలెక్టరేట్ లో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఈ శిబిరం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు.ఏళ్ల తరబడి క్లెయిమ్ చేయని బ్యాంకు డిపాజిట్లు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, భీమా పాలసీలు తదితర ఆర్థిక ఆస్తులు యజమానులకు చేరేలా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజల సొమ్ము ప్రజలకే చేరాలన్న ఉద్దేశ్యంతో ఆర్బీఐ, ఐఆర్డిఎఐ, పిఎఫ్ఆర్డిఏ వంటి జాతీయ స్థాయి సంస్థలు, బ్యాంకులు, భీమా కంపెనీలు ఉమ్మడిగా ఈ శిబిరాలను నిర్వహిస్తున్నాయన్నారు. శిబిరంలో ఆస్తులు క్లెయిమ్ ల విధానం పై మార్గ నిర్దేశం చేస్తారన్నారు. బ్యాంకుల్లో పదేళ్లకు పైగా క్లెయిమ్ చేయని డిపాజిట్లు ఉన్న పౌరులు ఉద్గం వెబ్ సైట్ ద్వారా సులభంగా వివరాలు తెలుసుకోవచ్చున్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విద్యార్థులే దేశానికి పట్టుకొమ్మలు

- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి. జయశ్రీ
- 321 మంది విద్యార్థులకు రూ. 1.80 లక్షల విలువైన సామగ్రి పంపిణీ
- ఆరోగ్యమే మహాభాగ్యం.. పోషకాహారంతోనే ఉత్తమ ఫలితాలు: బి. జయశ్రీ
- నిర్లక్ష్యం చేస్తే జీవితమే అంధకారం: డీఈవో సత్యనారాయణ
- గ్రామీణ విద్యార్థుల కోసం రిలయబుల్ ట్రస్ట్ ముందడుగు
- లక్ష్యసాధన కోసం పట్టుదలతో చదవాలి: ఎంపీడీవో ప్రమోద్ కుమార్
- నూరు శాతం హాజరున్న విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు









**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 20 (ప్రజాఅక్షరం):** విద్యార్థులే దేశానికి పట్టుకొమ్మలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి. జయశ్రీ అన్నారు. క్రమశిక్షణ, సమయస్ఫూర్తి, ఏకాగ్రతతో విద్యాభ్యాసం చేస్తే ఉన్నత స్థాయికి ఎదగడం సాధ్యమని ఆమె విద్యార్థులకు సూచించారు. సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల గ్రామంలో శనివారం రిలయబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని 9 జెడ్పీ పాఠశాలలకు చెందిన 321 మంది పదో తరగతి విద్యార్థులకు రూ. 1.80 లక్షల విలువైన స్నాక్స్, నీళ్ల సీసాలు, పరీక్ష ప్యాడ్లు, పెన్నులను ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవి, జిల్లా విద్యాధికారి (డీఈవో) సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయశ్రీ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు పోషకాహారం అందించేందుకు రిలయబుల్ ట్రస్ట్ ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. పోషకాహారంతోనే ఆరోగ్యం లభిస్తుందని, ఆరోగ్యమే మహాభాగ్యమని చెప్పారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతారని అన్నారు. డీఈవో సత్యనారాయణ మాట్లాడుతూ.. చదువు కేవలం విజ్ఞానం మాత్రమే కాదు సంస్కారాన్ని కూడా నేర్పుతుందన్నారు. పన్నెండేళ్ల పాటు లక్ష్యసాధన కోసం పట్టుదలతో చదివితే జీవితాంతం సంతోషంగా జీవించవచ్చని తెలిపారు. ఇప్పుడే చదువును నిర్లక్ష్యం చేస్తే జీవితమంతా దాని ప్రభావం ఉంటుందని హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అపార అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, వారి విజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఎంపీడీవో ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామీణ విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా చూస్తున్నానని, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవి మాట్లాడుతూ.. తాను ప్రభుత్వ నవోదయ విద్యాలయంలో చదువుకున్నానని గుర్తు చేశారు. తల్లిదండ్రులకు గర్వకారణంగా పిల్లలు ఎదగాలని సూచించారు. "నీలాగా నీ పొరుగువాడిని ప్రేమించు. నీకున్న దాంట్లో పదిమందికి సహాయపడు" అనే చర్చి ఫాదర్ బోధనను హృదయంలో నిలుపుకొని, మిత్రులతో కలిసి రిలయబుల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులు, వృద్ధులు, అనాథలు, నిర్భాగ్యులకు సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి గోలి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. జెడ్పీ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రమాదేవి, దీపా జోషి, హనుమంతు, ఉదయ, అశోక్, రఘుమారెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నూరు శాతం హాజరు సాధించిన విద్యార్థులకు డీఈవో బహుమతులు అందజేశారు.

# బచ్చన్నపేట సిద్దేశ్వర పెయింటర్స్ సంఘం అధ్యక్షులుగా... దేవరకొండ మల్లేశం...



**జనగామ/ బచ్చన్నపేట, డిసెంబర్ 20 (ప్రజా అక్షరం ప్రతినిధి) :** జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో సిద్దేశ్వర పెయింటర్ సంఘం... బచ్చన్నపేట మండల అధ్యక్షులుగా దేవరకొండ మల్లేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... బచ్చన్నపేట మండలంలో పనిచేస్తున్న సున్నాలు, పెయింటింగ్ కార్మికులకు అండగా ఉంటూ ఏ ఆపద వచ్చిన అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని వారు కార్మికులకు హామీ ఇచ్చారు. ఎంతోమంది పెయింటింగ్ కార్మికులు పట్టణాలకు హైదరాబాదు లాంటి పెద్ద నగరాలకు పెయింటింగ్ వేసేందుకు ఉదయం 5 గంటలకు బయలుదేరి రాత్రి 9,10 గంటల వరకు ఇంటికి చేరుకుంటారు. అలాంటి వారికి ప్రభుత్వం నుండి ఎలాంటి అభివృద్ధి పథకాలు వచ్చిన అధికారుల దృష్టికి తీసుకువెళ్లి కార్మికులందరికీ న్యాయం చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. వీరితో పాటు స్థానికంగా పనిచేస్తున్న పెయింటింగ్ కార్మికులకు గ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్న గృహాలకు ఇతర ప్రాంతాలను వచ్చే వారికి ఇవ్వకుండా స్థానికులు చేసుకునే విధంగా కృషి చేస్తానన్నారు.

**నూతన కమిటీ సభ్యులు వీరే...**

అధ్యక్షులు: దేవరకొండ మల్లేశం, ఉపాధ్యక్షులు బెజగం మహేష్ , ప్రధాన కార్యదర్శి మానేపల్లి భాస్కర్, కోశాధికారి కోలుగురి పర్శరాములు, బుక్ కీపర్ జెరిపోతుల మధులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల నుండి వచ్చిన కార్మికులు మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల్లో పాల్గొన్నారు.

# తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో నర్వ మండల స్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ ను మండల విద్యాధికారి బి. రామ్ రెడ్డి హాజరై ప్రారంభించారు.



**నర్వ డిసెంబర్20( ప్రజా అక్షరం న్యూస్)** మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఈ టెస్ట్ లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు.

**ఇంగ్లీష్ మీడియం విభాగంలో**

మొదటి స్థానం – కే. పల్లవి, జడ్పీహెచ్ఎస్ నర్వ,రెండవ స్థానం – ఎం. నవీన్ కుమార్, జడ్పీహెచ్ఎస్ పాతర్చెడ్,మూడవ స్థానం – కే. మౌనిక, జడ్పీహెచ్ఎస్ నర్వ,

**తెలుగు మీడియం విభాగంలో**

మొదటి స్థానం – త్రివేణి, కేజీబీవీ నర్వ,రెండవ స్థానం – మమత, కేజీబీవీ నర్వ,మూడవ స్థానం – అనురాధ, కేజీబీవీ నర్వ లు సాధించారు. విజేతలందరినీ తెలంగాణ గణిత ఫోరం ప్రతినిధులు,మండల ఇన్చార్జి మల్లేష్, ఉపాధ్యాయులు వీరేశ్ బాబు,రాములు, శైలజ లు అభినందిస్తూ, ఇది విద్యార్థుల కృషికి మరియు ఉపాధ్యాయుల మార్గనిర్దేశానికి నిదర్శనమని తెలిపారు. ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో గణితంపై ఆసక్తిని పెంచి, వారి మేధో వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు.

# యాదగిరిగుట్టలో ఎమ్మెల్యే మాధవరపు కృష్ణారావు మనవడి అన్నప్రాసన...







**యాదగిరిగుట్ట డిసెంబర్ 20 (ప్రజా అక్షరం):** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రంలో శనివారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరపు కృష్ణారావు మనవడు ధృవన్ అన్నప్రాసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాధవరపు కృష్ణారావు కూతురు శ్రీలత అల్లుడు విదిత్ రావు కుటుంబ సభ్యులు బంధువులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధాన ఆలయంలోని ఆలయ ముఖమండపంలో అర్చకులు మంత్రోచ్చారణలు చేయగా అన్నప్రాసన కార్యక్రమం జరిగింది స్వామివారి ప్రసాదం మొదటగా ఎమ్మెల్యే మనవడు ధ్రువన్ అన్నప్రాసన జరిగింది. అర్చకులు ఆశీర్వదించారు. అంతకుముందు ఎమ్మెల్యే మాధవరపు కృష్ణారావుతో పాటు కుటుంబ సభ్యులు బంధువులు శ్రీ స్వామివారిని దర్శనం చేసుకోగా అష్టోత్తర సువర్ణ పుష్పార్చన పూజలు నిర్వహించారు. అనంతరం వేద ఆశీర్వచనం మంటపంలో అర్చక స్వాములు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ అధికారి రాజన్ బాబు స్వామి వారి అభిషేక లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

# చీకటిమామిడి గ్రామంలో చేపల పంపిణీ



**(ప్రజా అక్షరం) డిసెంబర్ 20 బొమ్మలరామారం** మండలంలోని చీకటిమామిడి గ్రామంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన చేప పిల్లల్ని ఎర్ర చెరువు, చవట చెరువు, నల్లకుంట చెరువులలో మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వదిలారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో కాలువల ద్వారా చెరువులు నింపి చేప పిల్లలు పంపిణీ చేసి మా కుటుంబాల సంతోషం కోసం కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీహరి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఫిషర్మెన్ కమిటీ చైర్మన్ కాశమైన కనకరాజు, చీకటిమామిడి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాగుల బలరాం, చీకటిమామిడి, లక్ష్మి తండా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పలువురు ముదిరాజ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఎన్ అశోక్ తల్లిదండ్రులకు నివాళు లర్పించిన గురువర్యులు డేవిడ్ కడియం



**రామన్నపేట,డిసెంబర్ 20:(ప్రజా అక్షరం)**
ఇటీవలే తన తల్లి మరణించి కొన్ని రోజులవుతున్న దశదిన కర్మకు అనివార్య కారణాల వల్ల హాజరు కాలేదని శనివారం రోజున డేవిడ్ కడియం దంపతులు డేవిడ్ కడియం. విజయ ఎలిజబెత్ డాక్టర్ అశోక్ ను పరామర్శించి వారితల్లిదండ్రుల ఫోటోలకు పూలమాలవేసి నివాళు లర్పించారు.తల్లి తండ్రి కోల్పోయిన అశోక్ కుటుంబానికి ధైర్యం చెప్పి రానున్న రోజులలో ధైర్యంతో ముందుకు పోవాలని అన్ని విధాలా మేము ఉంటామని ధైర్యం చెప్పారు.తన గురువర్యులు ఎప్పటికప్పుడు ధైర్యం చెప్పి ఇప్పటివరకు అండగా ఉంటున్నందుకు సొంత కుటుంబ సభ్యులుగా గురువర్యులు ఎప్పటికప్పుడు మార్గ నిర్దేశం చేస్తూ ముందుకు నడుపుతున్నారని సార్ బాటలో నడవడం గొప్ప విషయం అని తన కుటుంబ సభ్యులు తెలియజేశారు.

# సింగరేణిని భ్రష్టు పట్టిస్తున్న కొందరు అధికారులు

**:- లాభాల్లో ఉన్న సంస్థ కీర్తి, ప్రతిష్టలను దెబ్బ తీస్తున్నారు.**

**:- యాజమాన్యం తీరుపై మండిపడ్డ గుర్తింపు సంఘం ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య.**



**గోదావరిఖని,డిసెంబర్ 20 (ప్రజా అక్షరం ప్రతినిధి):-**
సింగరేణిలో కొంతమంది అధికారులు తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తుండటంతో లాభాల్లో ఉన్న సింగరేణి సంస్థ కీర్తిప్రతిష్టలను దెబ్బతీస్తూ,సంస్థ ను భ్రష్టు పట్టిస్తున్నారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య యాజమాన్యం తీరుపై ఒక ప్రకటనలో మండిపడ్డారు.సింగరేణిలో 2024-2025 ఆర్థిక సంవత్సరంలో రిటైర్డ్ ఐన కార్మికులకు 34 శాతం లాభాల్లో వాటా డిసెంబర్ 18న మరియు డిసెంబర్ 23న పి.ఎల్.ఆర్ బోనస్ అనగా దీపావళి బోనస్ ఇవ్వడానికి డిసెంబర్ 16 న యాజమాన్యం సర్క్యులర్ ను జారీ చేసిందని,ఇట్టి సర్క్యులర్ లో రిటైర్డ్ కార్మికులు కంపెనీ క్వార్టర్ ఖాళీ చేయాలని నిబంధన విధించారని,ఇదివరకు ఎప్పుడు ఈ నిబంధన సింగరేణిలో లేదని ఇది దుర్మార్గమైన చర్యగా ఆయన అభివర్ణించారు.సింగరేణిలో రిటైర్డ్ ఐన కార్మికుడు క్వార్టర్ ఖాళీ చేయకపోతే సర్వీస్ గ్రాట్యుటీని మాత్రమే నిలిపి వేసి మిగతా టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లించిన ఆనవాయితీ ఉందని ఆయన గుర్తు చేశారు.సింగరేణిలో ప్రస్తుతం కొందరు అధికారులు అనుసరిస్తున్న వ్యవహార శైలి చూస్తే కొత్త నిబంధనలని గుర్తింపు సంఘంతో చర్చించకుండా ఏకపక్షంగా సర్క్యులర్ లను జారీ చేసి రిటైర్డ్ ఐన కార్మికులకు క్వార్టర్ ఖాళీ చేస్తేనే లాభాల్లో వాటా మరియు దీపావళి బోనస్ చెల్లిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని ఆయన యాజమాన్యంపై మండిపడ్డారు.గుర్తింపు సంఘం ఏఐటియుసిగా ఈ సర్క్యులర్ జారీ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.సింగరేణిలో కార్మికుల కష్టార్జితాన్ని సంస్థ యొక్క డబ్బులను కోట్లాది రూపాయలు గవర్నమెంట్ కి అప్పనంగా ఇస్తున్నారని ఆయన ఆరోపించారు,విద్యుత్ సంస్థల నుండి సింగరేణికి రావాల్సిన 40 వేల కోట్లకు పైగా బకాయిలను మాత్రం రాబట్టడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ఆరోపించారు.సింగరేణి పరిసర ప్రాంతాల్లో ఉన్న వారికి ఖర్చు పెట్టే కోట్లాది రూపాయలు సంస్థ లేని జిల్లాలో ఖర్చు పెడుతూ సంస్థ సొమ్ము ను దుబారా చేస్తున్న యాజమాన్యం సింగరేణిలో సంప్రదాయంగా వస్తున్న పండుగ ఐన ఆవిర్భావ దినోత్సవం కోసం కార్మికులు ప్రతి సంవత్సరం కుటుంబ సభ్యులతో వారి వారి ఏరియాలలో సింగరేణి అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకుంటారని,ఈ సంవత్సరం సింగరేణి అవతరణ దినోత్సవ పండుగకి మాత్రం సంస్థలో పైసలు లేవని ఏరియా జీఎం కార్యాలయంలో మాత్రమే సింగరేణి సంస్థ యొక్క అవతరణ దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని,కావాలని తక్కువ బడ్జెట్ కేటాయించి కొంతమంది అధికారులు కార్మికుల్లో రెచ్చగొట్టే పద్ధతిని అవలంబిస్తున్నారని ఆయన ఆరోపించారు.సంస్థ యొక్క భవిష్యత్తు నిర్వీర్యం చేయడానికి పూనుకున్నారని భవిష్యత్తులో అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.

# నూతన సర్పంచిని సత్కరించిన అయ్యప్ప భక్తులు



**రామన్నపేట,డిసెంబర్ 20:(ప్రజా అక్షరం)**
రామన్నపేట మండల పరిధిలోని మునిపంపుల గ్రామంలో నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన బొడ్డుపల్లి వెంకటేశం ను శనివారం రోజున ఆ గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు శాలువా కప్పి సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కట్ట యాదయ్య,పొన్న ఉప్పలయ్య,సూరపల్లి నాగరాజు, గజ్జల రాజు,గాదే గౌరీ శంకర్, శానకొండ శ్రీధర్,ఆళ్ల లింగస్వామి, జంపాల గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యం ఎప్పుడు ఉన్నతంగానే ఉండాలి: ఎంఈఓ చందా రమేష్





**రాజాపేట, డిసెంబర్ 20, (ప్రజా అక్షరం):**
రాజాపేట మండల గణిత ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్ష శనివారం నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్ లో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీ పరీక్షల్లో మొదటి మూడు స్థానాలు సాధించిన వారిని జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి చందా రమేష్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ తమ లక్ష్యాన్ని ఎప్పుడూ కూడా ఉన్నతంగా నిర్దేశించుకోవాలని అందరి జీవితంలో గణితం ఒక భాగమని గణితంలో నైపుణ్యం సంపాదిస్తే మిగిలిన అన్ని విషయాల్లో కూడా ముందంజలో ఉంటారని విద్యార్థి యొక్క చురుకుదనానికి నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యల సాధన విషయంలో గణిత విద్యార్థి ఎప్పుడు ముందుంటారన్నారు. టాలెంట్ టెస్ట్ లో ప్రతి ఒక్కరు చక్కటి ప్రతిభ కనబరచారని వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణిత టాలెంట్ టెస్ట్ హాజరైన విద్యార్థి విద్యార్థులను ఉద్దేశించి రాజాపేట ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తడ్క రాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని వార్షిక పరీక్షల అతి దగ్గరగా ఉన్నందువల్ల సమయం వృధా చేయకుండా ప్రత్యేక శ్రద్ధ వహించి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని తెలియజేశారు. ఈ టాలెంట్ టెస్ట్ లో విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు గణిత ఉపాధ్యాయులు అమరేందర్, కనకయ్య బహుమతులను స్పాన్సర్ చేసారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల గణిత ఫోరం అధ్యక్షులు రాంప్రసాద్, గణిత ఉపాధ్యాయులు ప్రభాకర్ , పరమేష్ ,గణేష్ సత్తిరెడ్డి కనకయ్య, రమేష్ , సునీత, అమృతం తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి.









**దౌల్తాబాద్ డిసెంబర్ 20(ప్రజా అక్షరం)**
దౌల్తాబాద్ మండల కేంద్రంలో విషాద ఘటన చోటుచే సు కుంది. మండల కేం ద్రానికి చెందిన ఎల్లం అనే రైతు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. ఈ సంఘటన శనివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం ఎల్లయ్య (50) కౌలుకు తీసుకున్న వ్యవసాయ పొలానికి నీరు అందించేందుకు మోటార్ స్టాటర్ డబ్బాను తీస్తున్న సమయంలో అకస్మాత్తుగా విద్యుత్ సరఫరా జరిగి షాక్ తగిలింది. దీంతో తీవ్రంగా గాయపడిన ఎల్లం అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనను గమనించిన పొలాల వద్ద ఉన్న రైతులు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని కన్నీటిపర్యంతమయ్యారు.ఎల్లయ్య మృతి వార్త గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలన చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు రైతు సంఘాల నేతలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. వ్యవసాయ పనుల సమయంలో విద్యుత్ ప్రమాదాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# ఆర్థిక సహాయం అందజేత



**రామన్నపేట,డిసెంబర్ 20:(ప్రజా అక్షరం)**
రామన్నపేట మండల పరిధిలోని కొమ్మాయిగూడెం గ్రామంలో రేపాక బాలకృష్ణ గారి సతీమణి శ్రీమతి రేపాక అనూష మరణించిన వార్త తెలుసుకున్న గ్రామ సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి వెంటనే వెళ్లి,వారి కుటుంబాన్ని ఓదార్చి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ తన వంతు ఆర్థిక సహాయంగా 5000/- రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేస్తారు.

# 11 ఇంక్లైన్ గనిలో గుండె జబ్బులు,మధుమేహ వ్యాధిపై అవగాహన




**గోదావరిఖని,డిసెంబర్ 20 (ప్రజా అక్షరం ప్రతినిధి):-**
సింగరేణి ఆర్జీ.1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ అదేశాల మేరకు ఏరియా ఆసుపత్రి వైద్య ఆరోగ్య విభాగం, ఎసియంవో డాక్టర్ అంబికా ఆద్వర్యంలో శనివారం జిడికే 11ఇంక్లైన్ గనిలో గుండెజబ్బులు,మధుమేహం బీపీ జబ్బుల వ్యాదుల యొక్క లక్షణాలు,దుష్ప్రభావాలు మరియు నివారణ చర్యాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా సింగరేణి ఏరియా హాస్పిటల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారం పద్మ ఉద్యోగులకు గుండె జబ్బులు,మధుమేహం బీపీ జబ్బుల వ్యాదుల యొక్క లక్షణాల గురించి తీసుకోవాల్సిన జాగర్తల గురించి తెలియజేస్తూ తలనొప్పి, కళ్ళు తిరిగినట్లు అవ్వడం, మేడనొప్పులు,గుండె జబ్బులు వచ్చినప్పుడు చెమటలు పట్టడం, కళ్ళు తిప్పినట్టవ్వడం,అలసటగా అనిపించడం,గుండె అధికంగా కొట్టుకోవడం,ఎడమ చేయి లాగడం చాతిలో నొప్పి రావడం వంటి లక్షణాలు కనిపించును. ఇలాంటి వ్యక్తిని నడవనీయకుండా ప్రథమ చికిత్స చేసి స్ట్రెచర్ ద్వారా హాస్పిటల్ పంపించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిడీకే 11 గని ఏజెంట్ చిలక శ్రీనివాస్,మేనేజర్ బంగారం మాల్లేశం,సేఫ్టీ ఆఫీసర్, యం.మల్లేష్,ఎఐటియుసి ఫిట్ సెక్రెటరి నాయిని శంకర్,జియం కమిటి మెంబర్ రాజు,వెల్ఫేర్ ఆఫీసర్ జి.రవీందర్ అధికారులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బొల్లారం హోలీ ట్రినిటీ క్రిస్మస్ కు సర్వం సిద్ధం

**డిసెంబర్ 20,**

**లాల్ బజార్, సికింద్రాబాద్**

**(ప్రజా అక్షరం ప్రతినిధి )**




బొల్లారం లోని హోలీ ట్రినిటీ చర్చి ను క్రిస్మస్ వేడుకలకు సర్వం సిద్ధం చేశామని చర్చి సెక్రటరీ సునీల్ కుమార్ తెలిపారు.ఆదివారం సాయంత్రం ప్రీ క్రిస్మస్ వేడుకలు జరుగుతాయాన్నారు. అందులో భాగంగా సంస్కృతిక కార్యక్రమాలు కాంటట లాంటివి జరుగుతాయి అన్నారు.24న రాత్రి మాస్ 25న ఉదయం క్రిస్మస్ పండుగ ఆరాధనలు ఉంటాయి అన్నారు ప్రెస్ బైట్ ఇంచార్జి ఫాదర్ చార్లెస్స్ వెస్లీ ఆధ్వర్యంలో సి-నాడు మాడరేటర్.. మెదక్ డయాసిస్ ఇంచార్జి రైట్ రెవరెండ్ రూబెన్ మార్క్ 24 నాడు రాత్రి జరుగనున్న మాస్ లో ప్రసంగిస్తారని తెలిపారు.చర్చిని రకరకాల విద్యుత్ దీపాలతో అలంకరించమని అన్నారు.

# ఆ ఊరిలో విషాదం..

**ఒకే కుటుంబంలో ఇద్దరు.. మరొకరు మృతి**

**భయాందోళనలో గ్రామస్తులు**









**, రాజాపేట, డిసెంబర్ 20(ప్రజా అక్షరం) :**
రాజపేట మండలం నెమిల గ్రామంలో విషాద ఘటన చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళితే మోత్కుపల్లి బాలకిషన్ (33) పచ్చకామెర్లతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుని భార్య ఇటీవల వార్డు మెంబర్ గా గెలవడంతో ఆ ఎన్నికల బిజీలో అనారోగ్య సమస్యను తీవ్రంగా పట్టించుకోకపోవడంతో మృత్యువు ఒడిలోకి చేరుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మృతునికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు. మృతుని అంత్యక్రియలు కాకముందే మృతుని తండ్రి మోత్కుపల్లి ఐలయ్య (60) కండ్ల ముందే కన్న కొడుకు మృతి తట్టుకోలేక గుండెపోటుతో రాత్రి మృతి చెందాడు. ఇలా ఉండగా గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ పోతర్ల లక్ష్మి నరసయ్య(60) తన వ్యవసాయ భావి వద్దకు శుక్రవారం సాయంత్రం వెళ్లి తిరిగి రాకపోవడంతో పక్క భావి వాళ్ళు వెళ్లి చూడగా అక్కడే మృతి చెంది ఉన్నాడు. గ్రామంలో ముగ్గరు అంత్యక్రియలు శనివారం ఒకే రోజు కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆప్తుల మధ్య అశ్రునయనాలతో జరిగాయి . ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. గ్రామానికి ఏమైనది? ఇలా ఒకేసారి ముగ్గరు మృత్యువు ఒడిలోకి వెళ్లడం తో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.

# సర్పంచ్ లను సన్మానించిన అల్ట్రాటెక్ మేనేజ్ మెంట్



**గోదావరిఖని,డిసెంబర్ 20 (ప్రజా అక్షరం ప్రతినిధి):-**
రామగుండం నియోజకవర్గం లోని పాలకుర్తి మండలంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో గెలిచిన సర్పంచ్ లను అల్ట్రాటెక్ మేనేజ్మెంట్ బసంత్ నగర్ సర్పంచ్ పర్నవేని శ్రీనివాస్,రానాపూర్ సర్పంచ్ ఇటుకల స్రవంతి శ్రీకాంత్, మరియు బసంత్ నగర్ ఉపసర్పంచ్ అట్ల శ్రీనివాస్ లను ప్లాంట్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి, హెచ్ఆర్ అండ్ ఐఆర్ పార్థ సారధి,సదానందం శాలువాలతో సత్కరించి,బొకేలను అందించి ఘనంగా సన్మానించినారు.ముఖ్య అతిథిగా హాజరైన పర్మినెంట్ యూనియన్ ప్రెసిడెంట్ అండ్ పి ఎ సి ఎస్ చైర్మన్ బయ్యపు మనోహర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ డిపార్ట్మెంట్ రవీందర్ రెడ్డి,వెంకట్ స్వామి,క్లబ్ సెక్రటరీ పోతుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఎన్ అశోక్ తల్లిదండ్రులకు నివాళులర్పించిన గురువర్యులు దేవిడ్ కడియం

**రామన్నపేట డిసెంబర్ 20( ప్రజా అక్షరం):-**



ఇటీవలే తన తల్లి మరణించి కొన్ని రోజులవుతున్న దశదిన కర్మకు అనివార్య కారణాల వల్ల హాజరు కాలేదని ఈరోజు డేవిడ్ కడియం దంపతులు డేవిడ్ కడియం. విజయ ఎలిజబెత్. వచ్చి డాక్టర్ అశోక్ తల్లిదండ్రుల ఫోటోలకు పూలమాలవేసి నివాళులర్పించారు డాక్టర్ అశోక్ ను పరామర్శించి తల్లి తండ్రి కోల్పోయిన అశోక్ వారి కుటుంబానికి ధైర్యం చెప్పి రానున్న రోజులలో ధైర్యంతో ముందుకు పోవాలని అన్ని విధాలా మేము ఉంటామని ధైర్యం చెప్పారు తన గురువర్యులు ఎప్పటికప్పుడు ధైర్యం చెప్పి ఇప్పటివరకు అండగా ఉంటున్నందుకు సొంత కుటుంబ సభ్యులుగా గురువర్యులు ఎప్పటికప్పుడు మార్గ నిర్దేశం చేస్తూ ముందుకు నడుపుతున్నారని సార్ బాటలో నడవడం గొప్ప విషయం అని తన కుటుంబ సభ్యులు తెలియజేశారు

## కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కి ఘనంగా సన్మానం

**మంచిర్యాల,డిసెంబర్ 20 (ప్రజా అక్షరం ప్రతినిధి):-**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్మిక గనుల శాఖ మంత్రి జి.వివేక్ వెంకట స్వామిని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పక్షాన మంచిర్యాల జిల్లా చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.సర్పంచ్ ఎన్నికల్లో తన నియోజకవర్గంలో అత్యధిక సర్పంచ్ లను గెలుపొందడం అదేవిధంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఇన్చార్జిగా ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ గెలుపు కోసం కృషిచేసిన కార్మిక,గనుల శాఖ మంత్రి జి.వివేక్ వెంకటస్వామి కి పూలమాలవేసి శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో (ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,బొంకూరి మధుతో పాటు,రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్,రిటైర్డ్ ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ బి.రాజయ్య,జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్,పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ బాల అంకుష్, మంచిర్యాల జిల్లా కో కన్వీనర్ ఆసంపల్లి శ్రీనివాస్,అంతర్గామ్ మండల అధ్యక్షులు ఇండి బిల్లీ, రవీందర్ తదితరులు ఉన్నారు,

# హైదరాబాద్ బుక్ ఫెయిర్ను సందర్శించిన జర్నలిస్ట్ శశి కుమార్ గౌడ్

**రాజాపేట, డిసెంబర్ 20, (ప్రజా అక్షరం) :**



హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న 38వ జాతీయ పుస్తక ప్రదర్శన (హైదరాబాద్ బుక్ ఫెయిర్)ను రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన జర్నలిస్ట్ తోట శశి కుమార్ గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పుస్తక ప్రదర్శనలో వివిధ స్టాళ్లను పరిశీలిస్తూ పుస్తకాల ప్రాముఖ్యత గురించి స్టాల్స్ కి వచ్చిన పుస్తక ప్రియులతో ఆయన మాట్లాడుతూ పుస్తకాలు మన జ్ఞానం, అవగాహనలను పెంచడమే కాకుండా సమాజ మార్పు కోసం పునాదులు వేస్తాయనీ నేటి యువతకు పుస్తక పఠనం అలవాటు ఎంతగానో అవసరం అని చదవడం ద్వారా మన జీవితాలను గాడిలో పెట్టుకోవడం మాత్రమే కాదు, సమాజానికి తోడ్పడే గొప్ప అలోచనలకూ రూపకల్పన చేయవచ్చనీ అన్నారు.ఈ బుక్ ఫెయిర్ వంటి కార్యక్రమాలు పాఠక లోకాన్ని ప్రోత్సహించడానికి గొప్ప వేదికగా నిలుస్తాయనీ అన్నారు.

# అల్వాల్ లో ఘనంగా లయోలా అకాడమీ స్వర్ణోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క**













**డిసెంబర్ 20,అల్వాల్, సికింద్రాబాద్**

**(ప్రజా అక్షరం ప్రతినిధి)**

అల్వాల్ లో లయోలా అకాడమీ గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి స్వర్ణోత్సవ వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం చేతుల మీదుగా గోల్డెన్ జూబ్లీ లోగో మరియు లా క్రియేటివ్ అనే మ్యాగజైన్ ను మరియు నూతనంగా నిర్మించిన స్టేట్ ఆఫ్ ద ఆర్ట్ జూబ్లీ ఆడిటోరియంను వర్చువల్ గా ప్రారంభించారు.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం గోల్డెన్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథులుగా వచ్చిన వారిని శాలువాలతో సత్కరించి మేమంటోలు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా కాలేజీ స్థాపించినప్పటి నుండి నేటి వరకు జరిగిన విశేషాలను ఆడియో విజువల్ ప్రజెంటేషన్ ద్వారా అందించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ నృత్యాలతో అల్లరించారు.లయోలా అకాడమీ 1976లో స్థాపించబడిందని నేటికీ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని కళాశాల యాజమాన్యం తెలిపారు.ఈ వేడుకలలో మంత్రి సీతక్క , కె.కేశవరావు ,మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,గాదె ఇన్నయ్య మరియు లయోలా అకాడమీ యాజమాన్యం ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడమే బీజేపీ లక్ష్యం

**డిసెంబర్ 20,**

**ఎం.జి. రోడ్, సికింద్రాబాద్**

**(ప్రజా అక్షరం ప్రతినిధి)**






మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (యంజీ నరేగా) పథకాన్ని రద్దు చేసి వీబీ – జీ – రామ్ – జీ పేరుతో బిల్లును లోక్ సభ లో మందబలం ఉందనే ఉద్దేశంతో బిల్లును ప్రవేశ పెట్టి ఆమో దింప చేసుకున్న తీరుకు,ఈ పథకంలో గాంధీజీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ టిపిసిసి ఆధ్వర్యంలో సికింద్రా బాద్ ఎం.జి రోడ్ లోని గాం ధీజీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు .ఈ ధర్నాలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.ధర్నా ను ఉద్దేశించి ఎమ్మెల్యే శ్రీగణేష్ మీడియాతో మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి పేద ప్రజల నోటికాడ ముద్దను లాగేయడమే బి జే పి ప్రభుత్వ అంతిమ లక్ష్యం.ఈ బిల్లు కేవలం పేరు మార్పు కోసం చేసింది కాదు.బి జే పి ప్రభుత్వం దేవుళ్ళ పేరుతో పథకాలు తీసుకొస్తూ,చేసేవి మాత్రం దెయ్యాల పనులు.బి జే పి ప్రభుత్వం పథకాలలో గాంధీ, నెహ్రూ ల పేర్లు మార్చగలరేమో గానీ, ప్రజల హృదయాల్లో నుంచి వారిని వేరు చేయలేరు.ఈ కొత్త చట్టం ద్వారా రాష్ట్రాల, స్థానిక సంస్థల హక్కులను హరించడమే బి జే పి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం. గతంలో కేంద్రం 90 శాతం,రాష్ట్రాలు 10 శాతం నిధులు భరిస్తే ఈ కొత్త చట్టం ప్రకారం రాష్ట్రాలు 40 శాతం భరించాల్సి వస్తుంది.తక్షణమే ఈ బిల్లును వెనక్కి తీసుకుని పాత పథకాన్ని, మహాత్మా గాంధీ గారి పేరుతోనే కొనసాగించాలి.ఈ ధర్నా కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షుల వారితో పాటు గౌరవ మంత్రులు, సహచర ఎమ్మెల్యేలు,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రామకోటి రామరాజు భద్రాచల ముక్కోటి ఏకాదశి ఆహ్వానం

**రామకోటి సంస్థ సేవలను భద్రాచలం గుర్తించింది**

**భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**










భద్రాచల దేవస్థానంలో ఈనెల 30వ తేదీన కన్నుల పండుగగా జరిగే ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) ఉత్సవాలకు గాను సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన భక్తిరత్న జాతీయ అవా ర్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవ స్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు కు భద్రాచల దేవస్థానం ప్రత్యేక ఆహ్వానాన్ని పంపింది. ఈ సం దర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ భద్రాచల దేవస్థానం వారు మేము చేస్తున్న ఆధ్యాత్మిక, ధార్మిక కార్య క్రమాలను గుర్తించి మా సంస్థకు ముక్కోటి ఏకాదశి ఆహ్వానం పత్రికను పంపడం చాలా ఆనందంగా ఉంద న్నారు. రామ నామమే ప్రాణమని నమ్మి ప్రతి భక్తునిచే రామకోటి వ్రాపిస్తున్న మా సేవను గుర్తించి మాకు ప్రతి సంవత్సరం ఆహ్వాన పత్రికను పంపడం మా భక్తికి నిద ర్శనం అన్నారు. ఉత్తర ద్వారం ద్వారా ముక్కోటి దేవతల దర్శనం భాగ్యం పొందడం ఎన్నో జన్మల పుణ్యఫలం అన్నారు.

# ధనుర్మాసం సందర్భంగా గోదాదేవి పల్లకి సేవ



**రామన్నపేట, డిసెంబర్ 20:(ప్రజా అక్షరం)**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో ధనుర్మాసం పురస్కరించుకొని గోదాదేవి ఆండాలు అమ్మవారి పల్లకి సేవా కార్యక్రమం నగర సంకీర్తన గ్రామంలో ప్రధాన వీధులలో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.గ్రామంలో ఉన్నటువంటి పురాతన దేవాలయం భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీఆంజనేయస్వామి దేవాలయం నుండి రామాలయం రేణుక ఎల్లమ్మ ఆలయాల గుండా గ్రామపంచాయతీ కార్యాలయం వరకు,అక్కడినుండి వికాస్ ఫంక్షన్ హాల్ వరకు అమ్మవారి పల్లకి సేవా కార్యక్రమాలు కొనసాగాయి.ఈ కార్యక్రమాలు ఆంజనేయస్వామి ఆలయ అర్చకులు నిత్యానందం, రామాలయ అర్చకులు జేల్లా నిరంజన్,రామన్నపేట చెన్నకేశవస్వామి ఆలయ చైర్మన్ లవణం ఉపేందర్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామి ఆలయ భజన మండలి భక్త బృందం, గ్రామ మహిళలు, చిన్నలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ధనుర్మాసం ఎంతో పవిత్రమైన మాసమని దైవానికి ఇష్టమైన మాసమని ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో ఉదయం సాయంత్రం దీపారాధన చేస్తూ ఆలయాల సందర్శన భగవంతుని దర్శనాలు ఎంతో శ్రేష్టమని,ఆ రకంగా దైవ కార్యక్రమాలు నిర్వహించాలని,ఈ గ్రామంలో గోదాదేవి పల్లకి సేవ నిర్వహించడం,ఈ గ్రామానికి ఎంతో శ్రేష్టమని,ఆ అమ్మవారి కృపా కటాక్షములు ఈ గ్రామ ప్రజల పైన, పాడి పంటల పైన, ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలు కలగజేస్తుందని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్నటువంటి అయ్యప్ప స్వామి మాలదారులు,ఆంజనేయ స్వామి భక్త బృందం, సీతారామచంద్రస్వామి భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

## గణిత టాలెంట్ టెస్ట్ విద్యార్థికి బహుమతి ప్రధానం



**రాజపేట డిసెంబర్ 20 (ప్రజా అక్షరం):-**

శ్రీనివాస రామానుజన్ జయంతి ని పురస్కరించుకొని రాజాపేట మండలంలో జడ్పీహెచ్ఎస్ రాజాపేట నందు తెలంగాణ గణిత ఫోరం తరపున గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. అందులో జడ్పీహెచ్ఎస్ పారుపల్లి విద్యార్థిని మోత్కుపల్లి శ్రావిక మొదటి బహుమతి పొందింది. రాజాపేట మండల గణిత ఫోరం కన్వీనర్ పి.రాంప్రసాద్ మొదటి బహుమతి పొందిన శ్రావిక కు బహుమతిని ప్రధానం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుస్సా రమేష్ విద్యార్థిని ని అభినందిస్తూ ఈనెల 30వ తారీఖున జిల్లా స్థాయిలో జరిగే గణిత పోటీ పరీక్షకు అర్హత సాధించిందని తెలిపారు. మరియు ఉపాధ్యాయులు గ్రామస్తులు ఆశీస్సులు అందించారు.

# ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వండి



**గోదావరిఖని,డిసెంబర్ 20 (ప్రజా అక్షరం ప్రతినిధి):-** రచ్చపల్లి గ్రామం మంథని మండలానికి చెందిన మాలోతు చిన్నరాజు తండ్రి స్వామి నాయక్,వయసు 43. కులం లంబాడి.అతను అనారోగ్య సమస్య రీత్యా గత నాలుగు రోజుల క్రితం గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం అడ్మిట్ అవ్వగా శుక్రవారం ఉదయం 6 గంటల సమయంలో అందరూ నిద్రిస్తున్న సమయంలో ఎటో వెళ్లిపోయినాడు.ఎంత వెతికిన కనిపించకపోయేసరికి శనివారం అతని భార్య మాలోతు పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని, గుర్తు పట్టిన వారు పోలీసు వారికి సమాచారం అందించగలరని జీడీకే వన్ టౌన్ ఎస్ఐ కె.రమేష్ తెలిపారు.

# హెడ్ కానిస్టేబుల్ పార్తీవ దేహానికి కి నివాళి అర్పించిన అదనపు డీసీపీ అడ్మిన్



**గోదావరిఖని,డిసెంబర్ 20 (ప్రజా అక్షరం ప్రతినిధి):-** రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ కంట్రోల్ రూమ్ లో విధి నిర్వహణలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ రాజేంద్ర ప్రసాద్ గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యల వలన ఇబ్బంది పడుతూ శనివారం తుదిశ్వాస విడిచిన సమాచారం తెలుసుకొని రామగుండం పోలీస్ కమీషనరేట్ అదనపు డీసీపీ (అడ్మిన్) శ్రీనివాస్ హెడ్ కానిస్టేబుల్ గోదావరిఖని ఐబి కాలనీ,నివాసానికి వెళ్లి వారి పార్దివ మృతదేహనికి పూలమాల వేసి నివాళులు అర్పించి,ఆత్మకి శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా దేవుణ్ణి ప్రార్థించారు.డీసీపీ అడ్మిన్ మాట్లాడుతూ రాజేంద్ర ప్రసాద్ 1992 బ్యాచ్ లో పోలీస్ కానిస్టేబుల్ గా ఎంపికై 33 ఏళ్లుగా పోలీసు శాఖలో నిబద్ధతతో,నిజాయితీతో ప్రజా సేవలో అహర్నిశలు శ్రమించారు.విధిని ధర్మం గా భావించి ప్రజల భద్రత కోసం పనిచేశారు.వారి ఆకస్మిక మరణం పోలీసు శాఖకు, కుటుంబ సభ్యులకు,సహచర సిబ్బందికి,పెద్దలోటు.వారి సేవలను చిరస్థాయిగా స్మరించుకుంటామనీ వారి కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ తరపున హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాము.ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి ధైర్యం,ఓర్పు కలగాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నాము.వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాం అని డీసీపీ అడ్మిన్ తెలిపారు.పోలీస్ శాఖ తరుపున అంత్యక్రియల కోసం అందించె 30,000/-రూపాయల చెక్ ను వారి కుటుంబ సభ్యులకు అడ్మిన్ అందచేశారు.డీసీపీ అడ్మిన్ వెంట పీసీ ఆర్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లకుంట పోచ లింగం,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాబలం ముందు తలవంచిన అధికార బలం!

- మల్కాపురం తీర్పు.. అధికార పార్టీకి చెంపపెట్టు
- అధికార పతనానికి మల్కాపురమే నాంది: నిరంజన్ గౌడ్
- కుట్రలు దాటుకుని ఎగిరిన గులాబీ జెండా
- పోలీసుల పహారాలోనూ ప్రజాస్వామ్య విజయం
- బెదిరింపులకు లొంగలేదు.. తీర్పు మార్చలేదు
- మల్కాపురం విజయం ఒక ఆరంభం మాత్రమే
- దండు మల్కాపురం బీఆర్ఎస్ పార్టీ నూతన సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్




**చౌటుప్పల్, డిసెంబర్ 20 (ప్రజాఅక్షరం):** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, దండు మల్కాపురం గ్రామంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ప్రజల తీర్పుతో అధికార పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలిందని, ప్రజాబలం ముందు అధికార బలం ఓడిపోయిందని బీఆర్ఎస్ పార్టీ గ్రామ నూతన సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్ అన్నారు. ఘన విజయం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికార గర్వంతో వ్యవహరించిన నేతలకు మల్కాపురం ప్రజలు చెంపపెట్టులాంటి తీర్పు ఇచ్చారని వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో అధికార పార్టీ నాయకులు అప్రజాస్వామికంగా ప్రవర్తించారని, పోలీసు బలగాలను మోహరించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని ఆరోపించారు. ప్రచారం చేయనివ్వకుండా అడ్డంకులు సృష్టించినా, మల్కాపురం ఓటర్లు ధైర్యంగా నిలబడి బీఆర్ఎస్ జెండాను గెలిపించారని తెలిపారు. మల్కాపురం విజయం ఒక ఆరంభమేనని, అధికార పార్టీ పతనం ఇక్కడి నుంచే మొదలైందని నిరంజన్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని, అప్పుడు అక్రమాలకు పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో చౌటుప్పల్ మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ జెండాను ఎగరవేస్తామని స్పష్టం చేశారు.

# భావి గణిత శాస్త్రవేత్తలకు 'ట్రినిటీ' వేదిక

- ఘనంగా రామానుజన్ ఒలింపియాడ్-2025
- విద్యార్థుల్లో పోటీతత్వానికి పదును.
- ట్రినిటీ స్కూల్‌లో ఓఎంఆర్ పద్ధతిలో ఒలింపియాడ్
- ఓఎంఆర్ పద్ధతిలో విద్యార్థులకు పరీక్ష
- ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించిన ఎంఈఓ గురువారావు
- ట్రినిటీ విద్యాసంస్థల డైరెక్టర్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల









**చౌటుప్పల్, డిసెంబర్ 20 (ప్రజాఅక్షరం):** గణిత శాస్త్ర దిగ్గజం శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని, జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా స్థానిక ట్రినిటీ విద్యాసంస్థల్లో 'రామానుజన్ ఒలింపియాడ్ ఆప్టిట్యూడ్ టెస్ట్-2025' శనివారం అత్యంత ఉత్సాహంగా జరిగింది. 1వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థుల వరకు నిర్వహించిన ఈ పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలను మండల విద్యాధికారి (ఎంఈఓ) గురువారావు ఆవిష్కరించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, జ్ఞాపకశక్తిని వెలికితీసేందుకు ఇటువంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. 100 మార్కులకు గాను 100 ప్రశ్నలతో కూడిన ఈ పరీక్ష, విద్యార్థులు భవిష్యత్తులో రాయబోయే పోటీ పరీక్షలకు ముందస్తు సంసిద్ధతను కల్పిస్తుందని పేర్కొన్నారు. పాఠశాల స్థాయిలోనే ఓఎంఆర్ షీట్ ద్వారా పరీక్ష నిర్వహించడం ఈ పాఠశాల ప్రత్యేకత అని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీబీ కృష్ణారావు, డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ.. ఈ ఒలింపియాడ్ ఫలితాలను రామానుజన్ జయంతి రోజైన డిసెంబర్ 22న ప్రకటించి, విజేతలకు మెమెంటోలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణిత శాస్త్ర అధ్యాపకులు శివరాణి, శ్రీవాణి, రవీంద్ర, విజయ్ కుమార్, సౌజన్య, నీరజ, అవనిజ, సామాన్య శాస్త్ర అధ్యాపకులు మాలిక్, రమేష్, శ్రీహరి, సంధ్యారాణి తదితరులు పాల్గొని పరీక్షా సరళిని పర్యవేక్షించారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.

# బన్సీలాల్ పేట్ ప్రభుత్వ పాఠశాలలో ఫర్నిచర్ పంపిణీ చేసిన కేంద్రమంత్రి

- గుండా ఈశ్వరయ్య మెమోరియల్ ప్రభుత్వ పాఠశాలలో కార్యక్రమం.
- ముఖ్య అతిధిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, పాల్గొన్న రాంగోపాల్ పేట్ కార్పొరేటర్







**డిసెంబర్ 20, బన్సీలాల్ పేట్, సికింద్రాబాద్ (ప్రజా అక్షరం ప్రతినిధి)** సికింద్రాబాద్ నియోజకవర్గం, బన్సీలాల్ పేట్, గుండా ఈశ్వరయ్య మెమోరియల్ ప్రభుత్వ పాఠశాలలో ఫర్నిచర్ పంపిణీ చేసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్యాంశాలు జీరాలోని గుండా ఈశ్వరయ్య మెమోరియల్ ప్రభుత్వ పాఠశాలలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఐడిబిఐ బ్యాంక్ సహకారంతో సి ఎస్ ఆర్ నిధులతో రెండు లక్షల విలువైన పాఠశాల సామాగ్రిని పంపిణీ చేశారు.పాఠశాలలో విద్యార్థులకు ఉన్న అవసరాలను దృష్టిలో ఉంచుకొని సామాగ్రిని పంపిణీ చేసినట్లు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కనీస వసతులు కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు.పాఠశాలలో అదనపు తరగతి గదులు,విద్యార్థిని విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడంతోపాటు మరుగుదొడ్ల నిర్వహణ మెరుగుపరచాల్సి ఉందని అన్నారు.ఇటీవల ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్ మిషన్లు కూడా పంపిణీ చేసినట్లు తెలిపారు.సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫీజును సైతం తన జీతం నుంచి చెల్లించానని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కార్పొరేటర్ పాఠశాలలకు దీటుగా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ప్రాథమికంగా మాతృభాష తెలుగు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు ఉద్యోగ ఉపాధి రీత్యా ఆంగ్ల భాషను నేర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాంగోపాల్ పేట్ కార్పొరేటర్ చీర సుచిత్ర, చీర సత్యనారాయణ, డివిజన్ నాయకులు,ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్,బ్యాంకు అధికారులు,అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో బి.ఆర్.ఎస్ నేతల సమావేశం

### ఓల్డ్ బోయినపల్లిలోని పార్టీ కార్యలయంలో నియోజకవర్గ పాలనపై సమీక్షా



**డిసెంబర్ 20, ఓల్డ్ బోయినపల్లి, సికింద్రాబాద్ (ప్రజా అక్షరం ప్రతినిధి)**
ప్రజా పాలన మరియు అభివృద్ధికి చిరునామా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మరియు కార్పోరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అని ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ బి.ఆర్.ఎస్ కార్యదర్శి మేకల హరినాథ్ ముదిరాజ్ అన్నారు.శనివారం ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో బి.ఆర్.ఎస్ నేతలు గడ్డం నర్సింగ్, వాసు యాదవ్, బాలరాజు గుప్తా, రాజు గౌడ్ తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మేకల హరినాథ్ మాట్లాడుతూ ప్రజా పాలన మరియు అభివృద్ధికి చిరునామా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,ఓల్డ్ బోయినపల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ లేనని కూకట్ పల్లి నియోజకవర్గం అన్ని విధాలుగా మరియు బోయిన్పల్లి డివిజన్ ను గత 15 సంవత్సరాలుగా అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత ఎమ్మెల్యే మాధవరం,కార్పొరేటర్ ముద్ద నరసింహ యాదవ్ లకే దక్కుతుందని అన్నారు. బి.ఆర్.ఎస్ హయంలో కోట్లాది రూపాయల నిధులతో బోయినీ చెరువు ప్రాంతం తో పాటు చెరువు కట్టపై రహదారుల నిర్మాణం,వాకింగ్ టాక్ నిర్మాణం, పార్కుల అభివృద్ధి,కమ్యూనిటీ హాల్ నిర్మాణం,బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసి ప్రతి కాలనీలలో బస్తీలలో మౌనిక వసతులను కల్పించారని అన్నారు.కోట్లాది రూపాయలు నిధులతో రెయిన్ వాటర్ డ్రైన్ ,పార్కులో ఓపెన్ వ్యాయామశాల ఇలా ఎన్నో అభివృద్ధి పనులను చేశారు.వారి అభివృద్ధి నీ చూసి మూడు పర్యాలు ప్రజలు బ్రహ్మారథం బట్టి గెలిపించారని అన్నారు.

# పత్తి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

### - కొనుగోలు కేంద్రాల్లోనే స్లాట్ బుకింగ్ సదుపాయం: మార్కెట్ కమిటీ కార్యదర్శి




**చౌటుప్పల్, డిసెంబర్ 20 (ప్రజాఅక్షరం):**
పత్తి రైతులు తమ పంట విక్రయంలో దళారుల బారిన పడి మోసపోవద్దని యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి రైతులకు సూచించారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ద్వారా పత్తి కొనుగోలు ప్రక్రియను సులభతరం చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు సమీప మార్కెట్ యార్డులు, పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద ప్రత్యేక హెల్ప్‌డెస్కులను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మీసేవ కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, మార్కెట్ సిబ్బంది ద్వారా కొనుగోలు కేంద్రాల్లోనే ఉచితంగా స్లాట్ బుకింగ్ చేసుకునే సౌకర్యం కల్పించామని వివరించారు. అయితే శని, ఆదివారాలు ఇతర ప్రభుత్వ సెలవు దినాల్లో ఈ సేవలు అందుబాటులో ఉండవని, మిగిలిన పని దినాల్లో రైతులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. నాణ్యమైన పత్తిని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని రైతులను కార్యదర్శి కోరారు. తెలియని వ్యక్తులను నమ్మి స్లాట్ బుకింగ్ చేయించుకోవద్దని, మార్కెట్ కమిటీ అందిస్తున్న అధికారిక సదుపాయాలను మాత్రమే సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

# బాలికల భవిష్యత్తుకు వెలుగు రేఖ ఎస్ఓ దుర్గం పవిత్ర

### కౌటాల మండల కేంద్రంలో ఆదర్శంగా నిలుస్తున్న కేజీబీవీ



**డిసెంబర్ 20, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా (ప్రజా అక్షరం ప్రతినిధి)** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం బాలికల విద్యలో నూతన దిశను చూపిస్తూ ముందుకు సాగుతోంది. ముఖ్యంగా ఈ విద్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న దుర్గం పవిత్ర సేవలు విద్యార్థినులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయ వర్గాల మన్ననలను పొందుతున్నాయి.గ్రామీణ, వెనుకబడిన కుటుంబాలకు చెందిన బాలికలకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందించే దిశగా ఎస్ఓ దుర్గం పవిత్ర కృషి ప్రశంసనీయం.బాలికలు కేవలం చదువులోనే కాకుండా జీవిత నైపుణ్యాలు, స్వీయ రక్షణ ఆరోగ్య అవగాహన, పరిశుభ్రత, సామాజిక బాధ్యత వంటి అంశాల్లోనూ ముందుకు రావాలని ఆమె ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.బాలికల విద్యే సమాజ భవిష్యత్తు ఆచరణలో చూపిస్తున్న ఎస్ఓ దుర్గం పవిత్ర బాలిక చదువుకుంటే ఒక కుటుంబమే కాదు ఒక సమాజమే మారుతుంది అనే భావనను ఆచరణలో చూపిస్తున్నారు దుర్గం పవిత్ర. విద్యార్థినులతో నిత్యం మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకొని, మానసిక ధైర్యం నింపడం, చదువుపై ఆసక్తి పెంచడం ఆమె ప్రత్యేకతగా నిలుస్తోంది.క్రమశిక్షణ, భద్రతకు ప్రాధాన్యం విద్యాలయంలో బాలికల భద్రత, క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ తల్లిదండ్రులకు నమ్మకం కలిగించే వాతావరణాన్ని ఎస్ఓ దుర్గం పవిత్ర రూపొందించారు.ప్రతిభకు ప్రోత్సాహం ఆత్మవిశ్వాసానికి బలం చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు,ప్రసంగ పోటీలు, చిత్రలేఖనం, వంటీ కార్యక్రమాల ద్వారా బాలికల ప్రతిభను వెలికితీయడంలో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారు.మేము చేయగలము" అనే ఆత్మవిశ్వాసం బాలికల్లో నాటుతున్నారు. తల్లిదండ్రులు,అభినందనలు ఎస్ఓ దుర్గం పవిత్ర సేవలపై తల్లిదండ్రులు, హర్షం వ్యక్తం చేస్తున్నారు. బాలికలను సురక్షితంగా,బాధ్యతతో తీర్చిదిద్దుతున్నారని, కౌటాల మండలానికి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం గర్వకారణంగా మారిందని పేర్కొంటున్నారు.బాలికల కలలకు బాటలు వేసే విద్యాలయం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నేడు బాలికల విద్యకు ఆదర్శంగా నిలుస్తోంది.ఈ ప్రయాణంలో ఎస్ఓ దుర్గం పవిత్ర సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ఘనంగా మహబూబ్ కాలేజ్ హై స్కూల్ వార్షికోత్సవం 2025-26

### ప్రత్యేక ఆకర్షణగా తెలంగాణ బోనాలు మరియు భారత ఆర్మీ యొక్క నృత్య ప్రదర్శన



**డిసెంబర్ 20, ఆర్. పి. రోడ్, సికింద్రాబాద్ (ప్రజా అక్షరం ప్రతినిధి)**
సికింద్రాబాద్ ఆర్.పి రోడ్ లోని మహబూబ్ కాలేజ్ హై స్కూల్ ఆవరణలో గల ఎస్.వి.ఐ.టీ ఆడిటోరియం లో మహబూబ్ కాలేజీ హై స్కూల్ యొక్క వార్షికోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా




తెలంగాణ రాష్ట్ర పండుగ అయినటువంటి బోనాలు మరియు భారత ఆర్మీ రంగం యొక్క బాధ్యతలు, భారత దేశం యొక్క రక్షణ గొప్పదనాన్ని నృత్యాన్ని ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ సీ. యాదగిరి, కరెస్పాండంట్ డాక్టర్ కే. అనిల్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఎన్. నరేష్ కుమార్ యాదవ్, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు, స్కూల్ సిబ్బంది, పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు

### బీఆర్ఎస్‌ను వీడి హస్తం గూటికి మసీదుగూడెం కార్యకర్తలు



**చౌటుప్పల్, డిసెంబర్ 20 (ప్రజాఅక్షరం):**
మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జైత్రయాత్ర కొనసాగుతోంది. చౌటుప్పల్ మండలం మసీదుగూడెం గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్ సమక్షంలో వారు పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆకుల ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలా మారిందని అన్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సర్పంచ్ స్థానాలను గెలుచుకోవడం పార్టీ బలానికి నిదర్శనమని పేర్కొన్నారు. త్వరలోనే రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవిని చేపట్టబోతున్నారని, ఆ తర్వాత నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ వీడి కాంగ్రెస్‌లో చేరిన వారిలో బక్క లింగస్వామి, బక్క రమేష్, బక్క మహేష్, బక్క శ్రీనివాస్, బక్క ధనుంజయ, బక్క నవీన్, బక్క దాసు, రాచపాక బుచ్చయ్య, జిల్లెల ప్రశాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు. వారికి నాయకులు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మసీదుగూడెం సర్పంచ్ మర్రి వంశీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాటేపల్లి నవీన్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొయ్యడ సైదులు గౌడ్, మాజీ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొగుదాల రమేష్ గౌడ్, మసీదుగూడెం ఎన్నికల ఇంచార్జ్ కంచరకుంట్ల రాంరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, సాయి, గణేష్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and owned by bhupathi; Srinivas , H.NO-1-111,village burugupally, Mandel Rajapet,District Yadhagiri Bhuvanagiri, Telangana-508105 Editor; BhupathiSrinivas, RNA Tel Tel 20684